**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 16-08-2025 | సంపుటి : 11 | సంచిక : 192 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

ఎపికి పెట్టుబడుల వెల్లువ

గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది

పదిలక్షల కోట్ల అప్పులతో ఎపిని దివాళా తీయించింది

రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.

47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం

40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు







విజయవాడ,ఆగస్ట్15: గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అమరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం.అడవితల్లి బాటలో'

# రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

<u>మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన</u>

<u>ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం</u>

<u>యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన</u>

<u>దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు</u>

<u>ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ</u>







న్యూఢిల్లీ,ఆగస్ట్15: రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికి ముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరి ంచారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానవ ంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా **(మిగతా 8 లో )**

# సూపర్ సిక్స్ ..సూపర్ హిట్

<u>హామీలన్నీ అమలు చేస్తున్నాం</u>

<u>ఆడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు</u>

<u>ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు</u>

<u>స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు</u>





విజయవాడ,ఆగస్ట్15: 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

<u>ఉచితబస్సు ప్రయాణంపై పవన్ కళ్యాణ్</u>

విజయవాడ,ఆగస్ట్15:ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయన్నారు.



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 8,450 బస్సులు సిద్ధం చేసినట్టు- చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు. బలమైన అకుంఠిత దీక్ష ఉన్న వ్యక్తి సీఎం చంద్రబాబు.. మన రాష్ట్ర ఆడపడుచులకు ప్రత్యేక ధన్యవాదాలు.. కూటమి ప్రభుత్వం నేటి నుంచి మహిళలకు, బాలికలకు, ట్రాన్స్ జెండర్ల కోసం ఈ పథకం అమలు చేస్తోంది..

# మహిళలతోనే ఏదైనా సాధ్యం


**మహిళా సాధికారితకు బాబుపెద్దపీట**

**చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా**

**స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్**

విజయవాడ,ఆగస్ట్15: అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించపరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ- ఏర్పాటు- చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు.



# సంపాదకీయం

శనివారం 16-08-2025

## కొత్త భారత్ ను ఆవిష్కరిద్దాం...

దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ జెండా ఎగరవేశారు. ప్రధానమంత్రి హోదాలో జాతీయ జెండాను ఎగరవేయడం ఇది 12వసారి. గతంలో ఏ ప్రధానమంత్రి సాధించని ఘనతను నరేంద్ర మోడీ తన పేరు మీద లిఖించుకున్నారు.. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మోదీ స్పష్టం చేశారు. మేడిన్ ఇండియా దేశ శక్తిని ప్రపంచానికి చాటుతుందన్నారు. సెమీకండక్టర్ల రంగంలో భారత్ పురోగతి సాధించిందన్నారు. ఇప్పటికే నాలుగు సెమీకండక్టర్ యూనిట్లు ప్రారంభించినట్లు గుర్తు చేసిన మోదీ.. మరో ఆరు సెమీకండక్టర్ యూనిట్లు రెడీ అవుతున్నట్లు తెలిపారు. . మేడిన్ ఇండియా సాయంతోనే ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయానికి అతిపెద్ద కారణం మన సాంకేతికత, రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా శక్తి అని అన్నారు. ఉగ్రవాదులను రక్షించడానికి వచ్చిన పాకిస్తాన్‌ను కొన్ని గంటల్లోనే మోకరిల్లేలా చేశామన్నారు.గత స్వాతంత్ర వేడుకల్లో తమ ప్రభుత్వం ఏం చేసిందో.. ఏం చేయబోతుందో నరేంద్ర మోడీ చెప్పేవారు. కానీ ఈసారి స్వాతంత్ర వేడుకల్లో పాకిస్తాన్ ను ఉతికి ఆరేశారు. అమెరికాకు పరోక్ష హెచ్చరికలు పంపించారు. కొద్దిరోజులుగా దేశంలో ఓటు చోరీ అంటూ హడావిడి చేస్తున్న రాహుల్ కు చురకలు అంటించారు.ఉగ్రవాదానికి సహకరించే వారికి గట్టి సమాధానం చెబుతాం. మన సైన్యానికి పూర్తిస్థాయిలో స్వేచ్ఛనిచ్చాం. న్యూక్లియర్ బెదిరింపులకు భయపడేది లేదు. ఎవరో హెచ్చరిస్తే వణికిపోయేది లేదు. దేశ సౌభాగ్యం కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేసేది లేదు.. మన దేశం జోలికి వస్తే ఎవరినైనా వదిలిపెట్టేది లేదు. దాయాది దేశం మనల్ని కవ్విస్తే.. వారి దేశంలోకి వెళ్లి.. ఉగ్రవాదులను మట్టుపెట్టాం. రక్తం, నీళ్లు ఎప్పుడూ కలిసి ప్రవహించవు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ రాజ్యాంగం అమలు కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారు. సింధు నది మీద భారతదేశానికి పూర్తిస్థాయిలో హక్కులు ఉన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చే వారిని వేరువేరుగా చూడము.. డాలర్ల మీద, పౌండ్ల మీద భారతదేశం ఆధారపడదు. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వీయ సమృద్ధి సాధించామని'' నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు.''కొంతమంది వ్యక్తులు మన దేశ రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారు. మన దేశ వ్యవస్థలను ప్రపంచ వేదికల మీద విమర్శిస్తున్నారు. ఇటువంటి విధానాలను భారత్ చూస్తూ ఊరుకోదు. దేశ ఔన్నత్యాన్ని.. దేశ సౌభాగ్యాన్ని కాపాడే బాధ్యతను మేం తీసుకున్నాం. ఆదే దిశగా అడుగులు వేస్తాం. అంతేతప్ప అడ్డగోలుగా ప్రవర్తిస్తే దానికి తగ్గట్టుగానే ఈ దేశ ప్రజలు సమాధానం చెబుతారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడే రోజుల పోయాయి. భారత్ హితం కోసం ఎటువంటి నిర్ణయాలైనా తీసుకుంటాం. ఒక పట్లగా వెనుకంజ వేసే రోజులు కావు ఇవి. ఈ దేశం కోసం ఏం చేయాలో మాకు తెలుసు. ఈ దేశం కోసం ఎలాంటి అడుగులు వేయాలో కూడా మాకు తెలుసు అని" నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు..అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదని మోదీ అన్నారు. అది గతంలో నడిచిందని.. ఇప్పుడు అటువంటి బ్లాక్‌మెయిల్స్‌కు భారత్ భయపడే ప్రసక్తే లేదని పరోక్షంగా పాక్ ఆర్మీ చీఫ్‌కు మోదీ కౌంటర్ ఇచ్చారు. ఉగ్రవాదం మానవాళి మనుగడే ముప్పు అని వ్యాఖ్యానించారు. సింధూ నీళ్లు కేవలం మన దేశ రైతులకు మాత్రమేనని తేల్చి చెప్పారు. ఎప్పటికీ నీరు, రక్తం కలిసి ప్రవహించవని అన్నారు. " సింధూ నది విషయంలో మరో మాట లేదు. వాటిని పాక్ కు ఇచ్చే ప్రసక్తే లేదు. దేశంలో నీటి కొరత ఉన్న ప్రాంతాలకు ఆ నీటిని తరలిస్తాం. సింధూ నదిపై సంపూర్ణ అధికారం భారత్‌దే. దీనిపై ఎప్పటికీ చర్చలు జరిపేది లేదు" అని మోదీ స్పషం చేశారు.భారత్ ఏ దేశానికి తీసిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి మన శక్తిని వృథా చేయకూడదు. మనం మన మార్గాన్ని మరింత విస్తృతం చేసుకోవాలని దేశ ప్రజలకు సూచించారు. మనం మన మార్గాలను పెంచుకుంటే, ప్రపంచం కూడా మనల్ని గౌరవిస్తుంది. ప్రపంచంతో పోటీ పెరుగుతున్నప్పుడు, ఆర్థిక స్వార్థం పెరుగుతుందన్నారు. మనం సంక్షోభాల సమయంలో కుంగిపోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మోదీ పిలుపునిచ్చారు. మనం ఓ మార్గాన్ని ఎంచుకుంటే, ఏ స్వార్థం మనల్ని వెనక్కి లాగలేదన్నారు. గత దశాబ్దంలో సంస్కరణ, పనితీరు బాగా రూపాంతరం చెందింది, కానీ ఇప్పుడు మరింత ఎదగాలంటే, అభివృద్ధి చెందాలంటే మనం మరింత కొత్త శక్తితో ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 'నయా భారత్' అనే థీమ్‌తో జరుగుతున్నాయి.2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆపరేషన్ సిందూర్ విజయాన్ని హైలైట్ చేస్తున్నాయి. జ్ఞానపథ్‌లో, వ్యూ కట్టర్‌లో ఆపరేషన్ చిహ్నం ఉంది. దాని థీమ్‌తో ప్రేరణ పొందిన ఫ్లవర్ ప్రజెంటేషన్ ప్రదర్శనలతో ఇది పూర్తి చేస్తారు.ఎర్రకోటలో ప్రసంగించే ముందు, ప్రధాని మోదీ కూడా చీలో పోస్ట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'వికసిత్ భారత్' కోసం ఒక విజన్‌ను షేర్ చేసుకుంటూ ప్రధాని మోదీ ఇలా రాసుకొచ్చారు. "అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు మనం స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేయడానికి, 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించడానికి మరింత కష్టపడి పనిచేయాలి. అమరవీరుల త్యాగాలు మనల్ని ప్రేరేపించాలని కోరుకుంటున్నాను. జై హింద్!" అని మోదీ పోస్ట్ చేశారు.

# మోడీ గుడ్ న్యూస్



న్యూఢిల్లీ, ఆగస్టు 15, భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ముఖ్యంగా దీపావళి లోగా సామాన్యులకు గిఫ్ట్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇందులో కొత్త తరం జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) సంస్కరణలు ఉంటాయని స్పష్టం చేశారు. రోజువారీగా వినియోగించే పలు రకాల వస్తువులపై (నిత్యవసరాలపై) పన్ను రేట్లు తగ్గిస్తామని వెల్లడించారు. ఇందుకోసం అన్ని రాష్ట్రాలతో చర్చించి.. జీఎస్టీ విధానంలో మార్పులు చేర్పులు చేస్తున్నట్లు పేర్కొన్నారు మోదీ. సామాన్యులకు వీటిని కానుకగా ఇస్తామని తెలిపారు"నేను దీపావళికి గొప్ప గిఫ్ట్ ఇవ్వబోతున్నాను. గత 8 సంవత్సరాలుగా మేం జీఎస్టీలో ఎన్నో సంస్కరణలు చేశాం. పన్నును సరళీకరించాం. ఇప్పుడు దీనిని సమీక్షించాల్సి ఉంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాలతో మాట్లాడాం. ఇప్పుడు కొత్త తరం జీఎస్టీ సంస్కరణల్ని తీసుకువస్తున్నాం." అని మోదీ అన్నారు. కొత్త తరం జీఎస్టీ సంస్కరణలతో .. పౌరులు

### భారీగా తగ్గనున్న పన్నులు

చెల్లించే పన్ను రేట్లు గణనీయంగా తగ్గుతాయని మోదీ వెల్లడించారు. ముఖ్యంగా చిన్న పరిశ్రమలు, ఓఓఇ లకు గణనీయ ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇంకా జనం రోజువారీగా వినియోగించే వస్తువులు మరింత చౌకగా మారుతాయని.. అందుకు అనుగుణంగా వాటిపై జీఎస్టీ రేట్లను తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.గత దశాబ్దం మొత్తం సంస్కరణలు, పనితీరు, పరివర్తిన గురించి జరగ్గా.. ఇప్పుడు మనం ఇంకా గొప్ప లక్ష్యాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రధాని. ఇదే సమయంలో 21వ శతాబ్దంలో అవసరమైన అన్ని సంస్కరణల్ని నిర్దిష్ట సమయానికి సిఫార్సు చేసేందుకు ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.భారతదేశ పరోక్ష పన్నుల వ్యవస్థలో జీఎస్టీ అతిపెద్ద సంస్కరణగా చెప్పొచ్చు. కేంద్ర, రాష్ట్రాలు వేర్వేరుగా విధిస్తున్న బహుళ పన్నుల స్థానంలో ఒకే పన్నుగా జీఎస్టీని 2017, జులై 1న ప్రవేశపెట్టారు. అంటే వస్తు, సేవలపై దేశమంతా ఒకే విధంగా విధించే పరోక్ష పన్నే జీఎస్టీ. ఇప్పుడు జీఎస్టీనే రాష్ట్రాలకు, కేంద్రానికి ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ప్రస్తుతం జీఎస్టీ కింద పన్ను రేట్లు 0, 5, 12, 18, 28 శాతాలుగా శ్లాబులు ఉన్నాయి. ప్రతి నెలలో జీఎస్టీ వసూళ్లు స్థిరంగా రూ. 1.8 లక్షల కోట్లపైనే నమోదవుతున్నాయి. జులైలో రూ. 1.96 లక్షల కోట్ల వసూళ్లు రాగా.. ఏప్రిల్ నెలలో అత్యధికంగా రూ. 2.37 లక్షల కోట్ల మేర జీఎస్టీ వసూళ్లు వచ్చాయి.

## ఆ ప్రాంతాల్లో భూముల ధరలు రెట్టింపు

హైదరాబాద్, ఆగస్టు 15, భూముల మార్కెట్ విలువ పెంపుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న స్థిరాస్తుల మార్కెట్ విలువను సవరించాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించింది. ప్రభుత్వ మార్కెట్ విలువకు, బహిరంగ మార్కెట్ ధరకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ సవరణ ప్రధాన లక్ష్యం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష నిర్వహించిన వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించారు.స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హన్మంతు జిల్లా రిజిస్ట్రార్లు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మార్కెట్ విలువ సవరణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఇరవై మున్సిపాలిటీలు, ఏడు నగర పాలక సంస్థల పరిధిలో జరగనుంది. జిల్లా రిజిస్ట్రార్ల నివేదిక అందిన వెంటనే కొత్త మార్కెట్ విలువలను అమల్లోకి తీసుకురానున్నారు.నివాస ప్రాంతాల మార్కెట్ విలువ ఒకే తరహాలో నిర్ణయించబడుతుంది. ప్రధాన రహదారుల పక్కన ఉన్న కాలనీలు, బజార్లలోని స్థిరాస్తులను వాణిజ్యపరంగా పరిగణిస్తారు. స్థానిక సంస్థల పరిధిలోకి కొత్తగా వచ్చిన గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సవరణపై నిర్ణయం తీసుకుంటారు. కొన్నిచోట్ల బహిరంగ మార్కెట్ విలువ కన్నా ప్రభుత్వ మార్కెట్ విలువ ఎక్కువగా ఉందని ఫిర్యాదులు రావడంతో, అటువంటి ప్రాంతాల్లో వాస్తవ విలువను నమోదు చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు.ఓఆర్ఆర్ లోపల, వెలుపల ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు 60 శాతం రాబడి వస్తోంది. ఈ మార్కెట్ విలువ సవరణ ద్వారా ప్రభుత్వానికి అదనంగా దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని అంచనా. మేడ్చల్, నాగారం, పోచారం, తూముకుంట, ఆదిభట్ల, జల్‌పల్లి, దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, మణికొండ, నార్సింగి, పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్, తుక్కుగూడ, తుర్కయాంజల్ మున్సిపాలిటీల్లో మార్కెట్ విలువ పెంచనున్నారు. నిజాంపేట, ఫీర్జాదిగూడ, బోడుప్పల్, జవహర్‌నగర్, బడంగ్‌పేట, మీర్‌పేట, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లలోనూ పెంపు ఉంటుంది.

# కేసీఆరే బెటర్.

### మూడ్ ఆఫ్ ది సర్వే

హైదరాబాద్, ఆగస్టు 15, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటింది. సీఎంగా రేవంత్‌రెడ్డి పాలన తొలి ఏడాది వరకు బాగానే సాగినట్లు అనిపించింది. కానీ, ఇప్పుడు పెద్దగా పనులేమీ చేసినట్లు కనిపించడం లేదు. పథకాలు ముందుకు సాగడం లేదు. హామీలు అమలు కావడం లేదు. ఈ భావన ప్రజల్లో కనిపిస్తోంది. ఈ తరుణంలో మూడ్ ఆఫ్‌ది పీపుల్స్ అండ్ పబ్లిక్ సంస్థ నిర్వహించిన తాజా సర్వేలో సంచలన నిజాలు వెల్లడయ్యాయి. ఈ సర్వేలో ఏ సీఎం పాలన బాగుందని అడిగిన ప్రశ్నకు మెజారిటీ ప్రజలు కేసీఆర్‌కే ఓటు వేశారు. సర్వేలో ప్రజలు కేసీఆర్ పాలనకు 55.68% మద్దతు ఇవ్వగా, రేవంత్ రెడ్డికి 28.40% మాత్రమే మద్దతు లభించింది.కేసీఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పాలన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రాష్ట్ర అభివృద్ధికి గణనీయమైన కృషి చేసిందని చాలా మంది భావిస్తున్నారు. అందుకే సర్వేలో 55.68% మంది కేసీఆర్‌కు మద్దతు ఇచ్చారని తెలుస్తోంది. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఈ భావోద్వేగ కారణం ఇప్పటికీ ప్రజల మనసుల్లో బలంగా నాటుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ వంటి పెద్ద ఎత్తున నీటిపారుదల తాగునీటి పథకాలు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటివి ప్రజల్లో సానుకూల ఆలోచన కలిగించాయి. రైతు బంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాయి. అవినీతి ఆరోపణలు మరియు పరిపాలనలో కొన్ని వివాదాలు కూడా ఉన్నప్పటికీ, సర్వే ఫలితాలు కేసీఆర్‌కు ఇప్పటికీ బలమైన మద్దతు ఉందని సూచిస్తున్నాయి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింది. సర్వేలో 28.40% మద్దతు మాత్రమే రేవంత్ పాలనకు లభించింది. ప్రజల్లో ఒక విభాగం సానుకూల దృక్పథం ఉన్నప్పటికీ, ఇంకా చాలా మంది ఆయన పాలనను ఆమోదించలేదు. రేవంత్ రెడ్డి యువ నాయకుడిగా, డైనమిక్ నాయకత్వ శైలితో ప్రజలను ఆకర్షించారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు కొంత మద్దతు తెచ్చిపెట్టాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, కుల గణన వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా వెనుకబడిన వర్గాల మద్దతు పొందే ప్రయత్నం చేస్తోంది. అయితే కేసీఆర్‌తో పోలిస్తే, రేవంత్ రెడ్డి పాలన ఇంకా కొత్తగా ఉంది, కాబట్టి ప్రజలు దీర్ఘకాలిక ఫలితాలను అంచనా వేయడానికి సమయం కావాలి. ఆర్థిక సవాళు ్ల, వాగ్దానాల అమలులో జాప్యం వంటివి రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణంగా భావిస్తున్నారు.సర్వేలో కేసీఆర్‌కు 55.68% మరియు రేవంత్‌కు 28.40% ఓట్లు రావడం వెనుక రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలు కీలక పాత్ర పోషించాయి. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కేసీఆర్‌కు ఉన్న బలమైన గుర్తింపు ఇప్పటికీ ప్రజల మనసుల్లో ఉంది. రేవంత్ రెడ్డి ఈ స్థాయి భావోద్వేగ కనెక్షన్‌ను ఇంకా సృష్టించలేదు. కేసీఆర్ పాలన దీర్ఘకాలంగా (2014?2023) ఉండడం వల్ల, ఆయన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సుపరిచితం. రేవంత్ పాలన ఇంకా పూర్తిగా స్థిరపడలేదు, దీని వల్ల ప్రజలు ఆయన పట్ల ఇంకా సంశయంతో ఉన్నారు. ఇటీవల కాంగ్రెస్ నిర్వహించిన ఒక సోషల్ మీడియా పోల్‌లో కూడా కేసీఆర్ పాలనకు 67% మద్దతు లభించిందని, రేవంత్‌కు తక్కువ మద్దతు లభించిందని సమాచారం. ఇది సర్వే ఫలితాలను బలపరుస్తుంది.

## మరో 6 నెలలు పొడిగింపు

కరీంనగర్, ఆగస్టు 15, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పొడగించిన పదవీకాలం గురువారంతో ముగిసింది. ప్రభుత్వం మరోమారు ఆరు నెలలపాటు పొడగిస్తూ జీవో ఎంఎస్ నెం. 836ను జారీ చేసింది. కరీంనగర్ సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో ఉన్న నాలుగు జిల్లాల్లోని 131 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు కొనసాగుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 131 పీఏసీఎస్లకు 2020 ఫిబ్రవరి 12న ఎన్నికలు జరిగాయి.ఆ తర్వాత సహకార సొసైటీల పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వీటి ఐదేళ్ల గడువు ఈ సంవత్సరం ఫిబ్రవరి 13న ముగియగా, ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లకుండా ఆరు నెలల పదవీకాలం పొడగించింది. ఈ ఆరు నెలల పదవీకాలం గురువారం ముగియగా మరోమారు పొడగించడంతో సహకార సంఘాల ఎన్నికలను ప్రభుత్వం ఇప్పట్లో నిర్వహించే ఆలోచనలో లేనట్లు స్పష్టమయింది. కరీంనగర్ జిల్లాలో 30, జగిత్యాల జిల్లాలో 51, రాజన్న సిరిసిల్లలో 22, పెద్దపల్లి జిల్లాలో 28 పిఎసిఎస్ లు ఉన్నాయిజిల్లాల పునర్విభజన అనంతరం కూడా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉమ్మడి జిల్లా పరిధిలో కొనసాగుతుంది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ల విభజన జరిగింది కానీ, అప్పటి ప్రభుత్వం ఆర్బీఐ నుండి ప్రత్యేక చట్టం తీసుకురాకపోవడంతో ఉమ్మడి జిల్లా పరిధిలోనే నేటికి కొనసాగుతూ వస్తుంది. అయితే సొసైటీల బలోపేతం, సహకార సంఘాల వ్యవస్థ పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించిన నేపథ్యంలో ఎన్నికలు ఇప్పుడే నిర్వహించే ఆలోచన చేయకుండా పదవీకాలం పొడగించింది. ఈ పదవీకాలం పొడగింపు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ఎక్కువ మంది పీఏసీఎస్ చైర్మన్లు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ల పదవులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారే కొనసాగనున్నారు.కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షునిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కొండూరి రవీందర్ రావు కొనసాగుతున్నారు. ఆయన బీఆర్ఎస్ హయాంలో టెస్కాబ్ తెలంగాణ సహకార సంఘం అధ్యక్షునిగా కొనసాగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులు కొనసాగిన అనంతరం ఆయనపై అవిశ్వాసానికి టెస్కాబ్ డైరెక్టర్లు సిద్ధం కావడంతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. ఆయన ప్రస్తుతం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షునిగా సేవలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పటికి ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా ఆయనకు మరో ఆరు నెలలు చైర్మన్ గా పనిచేసే అవకాశం దక్కింది.ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్ల వ్యవహారం నడుస్తుండడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ అమలుచేసి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని చూస్తుంది.

# సింగిల్ విండో ఎన్నికలెప్పుడు

నిజామాబాద్, ఆగస్టు 15, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఆ పాలకవర్గ పోస్టులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 905 సొసైటీలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి, చైర్మన్ తో పాటు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ప్రస్తుతం నడుస్తున్న పాలకవర్గం పదవీకాలాన్ని ఇదివరకే పొడిగించారు. అయితే ఈ పదవీకాలం మరో 6 నెలల పాటు పొడిగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లోపు నామినేటెడ్ పద్ధతిలో పాలక ఏర్పాటుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించవచ్చని తెలుస్తోంది. ఈ పద్ధతి ఏపీ లో ఇదివరకే కొనసాగిస్తున్నారు. ఎన్నికల ద్వారా పాలకవర్గాన్ని గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. వారే ప్రస్తుతం కొసాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పాలకవర్గ చైర్మన్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. సొసైటీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం కన్నా, నామినేటెడ్ పోస్టుల ద్వారా పదవి దక్కించుకోవడవే మంచిదని వారిలో కొంతమంది అభిప్రాయపడుతున్నారు. నామినేటెడ్ ద్వారా అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కువ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశముంటుందని పార్టీ నాయకులు సైతం సూచిస్తున్నారు. మార్కెట్ కమిటీ ల మాదిరిగా సొసైటీలకు కూడా రిజర్వేషన్ పద్ధతిలో పదవులను పంపిణీ చేయడం వల్ల పార్టీ నాయకులకు, మద్దతుదారులకు లాభం చేకూరుతుందని భావిస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న వారితో పాలకవర్గాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ పదవులను పొందేందుకు సొసైటీలలో సభ్యత్వం ఉన్న విపక్ష మద్దతుదారులు కాంగ్రెస్ గడప తొక్కేందుకు ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు. ఆ విధంగా కూడా విపక్షాలకు మద్దతు పలికే వారిని తనవైపుకు తిప్పుకోవచ్చని వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ఏదో రూపంలో ఎన్నికలు రావాలని ఎదురుచూస్తున్న విపక్షాలు మాత్రం ఈ విషయంలో ఏ రకంగా స్పందించాలి అనే విషయంలో తర్జనభర్జన పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న విపక్షాలు పీఏసీఎస్ గురించి ప్రస్తుతం పట్టించుకునే స్థితిలో లేరని తెలుస్తోంది.రుణాలు చెల్లించని కారణంగా దాదాపు 14 లక్షల మంది ఓటర్లు ఓటు వేసే, పోటీ చేసే హక్కును కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా 905 సొసైటీలో ఉన్న 32,99,088 మంది ఓటర్లలో, 13,98,257 మంది ఓటర్లు బకాయిలు చెల్లించని కారణంగా ఓటు వేసే లేదా పోటీ చేసే హక్కులను కోల్పోయారు. దీని ఫలితంగా ఓటర్ల సంఖ్య గణనీయంగా 43% తగ్గి 19,00,831కి చేరుకుంది.ఆర్థిక ఇబ్బందులు కాకుండా, లక్షలాది మంది రైతులు రుణ బకాయిలు తిరిగి చెల్లించకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రుణమాఫీ కోసం ఎదురుచూడటమే కారణమని, అప్పటి అధికార పార్టీ కేవలం తమ అభ్యర్థులను నామినేట్ చేయడం ద్వారా ఎన్నికల్లో గెలవడంపై మాత్రమే దృష్టి పెట్టిందనే విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఏవిధంగా వ్యవహరిస్తుందో వేచి చూడాలి.

# పాలేరు పొంగింది

ఖమ్మం, ఆగస్టు 15, కొద్దిరోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాలలో కూడా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరు విపరీతంగా వస్తున్నది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చెరువులు, వాగులు, కుంటలు నిండుగా నీటితో కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే మత్తళ్లు దునుకుతున్నాయి. దీంతో రైతులు ఉత్సాహంగా వరి నాట్లు వేస్తున్నారు. వరి నాట్లు పూర్తయిన చోట కలుపులు తీస్తున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధాన నీటి వనరులలో ఒకటి పాలేరు రిజర్వాయర్. కృష్ణా నీటిని నిల్వ చేసేందుకు ఈ రిజర్వాయర్ నిర్మించారు. ఈ రిజర్వాయర్ కు నాగార్జునసాగర్ నుంచి నీరు వస్తుంది. ఈ నీటి ద్వారా పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాలకు తాగునీరు అందుతుంది. కల్లూరు, బోనకల్, పాలేరు, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, పెనుబల్లి, తల్లాడ, కొణిజర్ల వంటి మండలాల్లోని పంట పొలాలకు సాగునీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ కు కృష్ణానది నుంచి మాత్రమే కాకుండా.. చుట్టుపక్కల ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే వచ్చే వరదతో కూడా నిండుతుంది.. పాలేరు రిజర్వాయర్ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నిండింది. నిండడం మాత్రమే కాదు అలుగు కూడా పాడుతోంది. ఈ రిజర్వాయర్ పరిధిలో వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ ఆయకట్టుకు ఈ సంవత్సరం ఢోకా లేకుండా పోయింది.రిజర్వాయర్ అలుగుపడుతున్న నేపథ్యంలో పక్కనే ఉన్న నాయకన్ గూడెం ఏరులో ఆ నీరు ప్రవహిస్తోంది. దీంతో ఖమ్మం జిల్లా పోలీసులు అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎందుకంటే నాయకన్ గూడెం నుంచే సూర్యాపేట, దాని మీదుగా హైదరాబాద్ వెళ్లాల్సి ఉంటుంది.

# జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు

హైదరాబాద్, ఆగస్టు 15, తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు, పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా అధికారంలో ఉంది. సర్వే ప్రకారం, రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి విషయంలో 28.40% మంది మాత్రమే మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీ, తులం బంగారం, రూ.4 వేల పెన్షన్, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు అమలులో లోపాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. 'అప్పులు' అనే సాకుతో ఈ హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో విద్యుత్ కోతలు, తాగునీటి కొరత, రోడ్ల గుంతలు, వీధి లైట్ల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు ప్రజల అసంతృప్తికి కారణాలుగా నిలుస్తున్నాయి.సర్వే ప్రకారం, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి సునీతమ్మకు 46.60% మంది మద్దతు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యురాలిగా సునీతమ్మకు సానుభూతి ఓట్లు లభించే అవకాశం ఉంది. గోపీనాథ్ గతంలో ఈ నియోజకవర్గంలో మూడుసార్లు విజయం సాధించడం, స్థానికంగా ఆయనకు ఉన్న పట్టు ఈ అనుకూలతకు కారణం.కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, నవీన్‌యాదవ్ టికెట్ ఆశిస్తున్నారు. ఈ సర్వేలో అజారుద్దీన్‌కు 22.72%, నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు లభించింది. అజారుద్దీన్‌కు ముస్లిం సామాజిక వర్గం నుంచి బలమైన మద్దతు ఉంది, అయితే నవీన్ యాదవ్ కుల, మత, పార్టీలకు అతీతంగా స్థానికంగా మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. కాంగ్రెస్‌లోఇద్దరి మధ్య టికెట్ కోసం పోటీ ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కీలకం కానుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు ఉండగా, 12.5% మంది తమ అభిప్రాయం వెల్లడించకపోవడం గమనార్హం.సర్వేలో 65.90% మంది బీఆర్ఎస్ మేనిఫెస్టో హామీలను అమలు చేయగల సామర్థ్యం కలిగి ఉందని భావించారు. కాంగ్రెస్‌కు 17.04%, బీజేపీకి 3.40% మద్దతు లభించగా, 13.65% మంది ఈ అంశంపై నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యం ఈ అభిప్రాయానికి బలం చేకూర్చింది. కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో నమ్మకం తగ్గడం ఈ ఫలితాల్లో స్పష్టమవుతోంది. ఇక పార్టీల పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 44.91%, కాంగ్రెస్‌కు 37.33% మద్దతు ఉంది. ఇతర పార్టీలకు 0.55%, నోటాకు 0.85% మద్దతు తెలిపారు. కానీ 13.02% మంది తమ అభిప్రాయాన్ని తెలపలేదు. బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు, గత పాలన ఘనతలు అనుకూల కారకాలుగా ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ అధికారంలో ఉండటం, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకునే అవకాశం దానికి బలం చేకూర్చుతోంది. ప్రజల్లో ఒక వర్గం 'అధికార పార్టీకి ఓటు వేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి' అనే భావనలో ఉంది.

# మూసీకి పోటెత్తిన వరద



వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జం ట జలాశయాల్లో ఒకటైన హిమాయత్ సాగర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరు తోంది. గురువారం ఉదయం నుంచి వరద ప్రవా హం అంతకంతకూ పెరగడంతో, అధికారులు మొదట 11 గేట్లను ఎత్తి నీటిని మూసీ నదిలోకి వదిలారు.సాయంత్రానికి ఇన్‌ఫ్లో 9000 క్యూసెక్కులు కొద్దిగా తగ్గడం తో రెండు గేట్లను మూసివేశారు. ప్రస్తుతం 9 గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి, 12,042 క్యూసెక్కుల నీటిని దిగువకు విడు దల చేస్తున్నారు. దీంతో మూసీ నదికి ఒక్కసారిగా వరద పోటెత్తింది. ఉగ్రరూపం దాల్చి న మూసీ పరివాహక ప్రాంతాలను ముంచెత్తింది. దీంతో ముసారాంబాగ్, జియాగూడ ప్రాంతాల్లోని ప్రధాన రహదా రులను మూసివేశారు.మూసీ ఉధృతికి మూసానగర్, శంకర్ నగర్ బస్తీలు నీట మునిగాయి. ఈ రెండు ప్రాంతాల్లో కలిపి 127 ఇళ్లలోకి వరద నీరు చేరింది. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయ క చర్యలు చేపట్టాయి. ముసానగర్‌లోని 110 మందిని, శంకర్ నగర్‌లోని 290 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వీరి కో సం సమీపంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభు త్వ పాఠశాలల్లో మొత్తం ఆరు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంకా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు రావాలని అధికారులు మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

మూసీ వరద ప్రవాహం కారణంగా అధికారులు ముందు జాగ్రత్త చర్యగా పలు ప్ర ధాన రహదారులను మూసివేశారు. మూసీ పై ఉన్న ముసారాంబాగ్ బ్రిడ్జిని పూర్తిగా మూసివేసి, వాహనాలను దారి మళ్లించారు. జియాగూడ నుంచి పురానాపూల్‌కు వెళ్లే రహదారిని కూడా మూసివేశారు. హిమాయత్‌సాగర్ నీటి విడుదల కారణంగా రాజేంద్రనగర్ వద్ద ఓఆర్ఆర్

## హిమాయత్‌సాగర్ 9 గేట్లు ఎత్తివేత

సర్వీస్ రోడ్డుపైకి వరద నీరు చేరడంతో, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వాహన రాకపోకలను నిలిపివేశారు.మూసీ నదిలో ఉన్న దోభీఘాట్‌లను కూడా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉండగా.. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, బోరబండ, ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్‌తో సహా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తిన అధికారులు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ డ్యామ్‌కు జాతీయ జెండాను ప్రతిబింబించేలా మూడు రంగుల రూపంలో విద్యుత్ బల్బులను అమర్చి, నీటిని విడుదల చేశారు. 26 గేట్ల నుంచి మువ్వన్నెల జెండా రంగులతో గురువారం రాత్రి నీటిని విడుదల చేశారు. కాగా నాగార్జునసాగర్‌కు శ్రీశైలం జలాశయం నుంచి 1,72,774 క్యూసెక్కుల వరద ఉధృతి కొనసాగుతున్నది.అధికారులు 26 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,03,502 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలచేస్తున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.40 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.7464 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గభవాని ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణం శాఖ హెచ్చరికతో పాటు సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం విపరీతంగా పెరిగింది. దీంతో ఆలయం ముందు పాయలో వరద భారీగా ప్రవహిస్తున్నది. దీంతో గురువారం ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. భక్తుల కోసం ఆలయ ప్రధాన ద్వారం వద్ద రాజగోపురంలో దుర్గాభవాని అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రధాన ఆలయం వైపు ఎవరు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. నిండుకుండలా మారిన ఉస్మాన్ సాగర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రంగారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలో ప్రధానమైన మూసీ, ఈసీ వాగులు ఉధృతంగా పారుతున్నాయి. ఈసీ మొయినాబాద్ మండలం వెంకటపూర్ వద్ద బ్రిడ్జికి ఆనుకొని పారుతోంది. ఉస్మాన్ సాగర్ జలాశయంలోకి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. పూర్తిస్థాయి నీటి మట్టం 1,790 అడుగులు కాగా ప్రస్తుతం 1,784.6 అడుగులకు చేరింది. మరో 5.4 అడుగులు చేరితే పూర్తిస్థాయి(3.9 టీఎంసీలు) నీటిమట్టానికి చేరుకుంటుంది. ప్రస్తుతం మూసీ నుంచి 6,800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. ఈ వరద ఇలాగే కొనసాగితే నేడో రేపో గేట్లు ఎత్తే అవకాశం కనిపిస్తోంది. చేవెళ్ల డివిజన్ పరిధిలో వాగులు, చెక్ డ్యాములు పొంగిపొర్లుతున్నాయి. కొత్తూరు మండలం గూడూరు గ్రామంలోని రామయ్య చెరువు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుంది. కాశన కుంట, చింత్ చెరువు, ఉప్పరవాని కంట, బేస్తవాని కుంట ఇప్పటికే అలుగు పారుతున్నాయి.వరద ఉధృతికి కొందుర్గు గంగన్న గూడెం రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అయ్యవారిపల్లి వాగు ప్రమాదకరం ప్రవహిస్తుండటంతో పలు గ్రామలకు రాకపోకలు స్తంభించాయి. షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో వరద పొంగుతుండటంతో ఈ ప్రాంతాలకు కనెక్షన్ కట్ అయ్యింది. వాగుల వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజలు వెళ్లకుండా పోలీసులు కాపలా ఉంటున్నారు.ఆమనగల్, కడ్తల, తలకొండపల్లి,మాడుగుల, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్మెట్, మహేశ్వరం లో ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. మీర్పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ లో పలు లోతట్టు కాలనీలో నీట మునిగాయి. తుక్కుగూడ శ్రీశైలం,హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారిపై అర్ధరాత్రి నుంచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

గోనెగండ్ల, ఆగస్టు 15దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోనెగండ్ల మండల ప్రాజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు టి.నసురుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకుంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాధాన్యమైన రోజు అయిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ వేదికపై మాట్లాడటం నాకు గొప్ప గౌరవం. 1947 ఆగస్టు 15న, దశాబ్దాల పాటు సాగిన బ్రిటిష్ వలస పాలన నుంచి మన దేశం విముక్తి పొందింది. ఈ రోజు మనకు కేవలం ఆనంద దినమే కాదు, అది స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు కూడా. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, రాణి లక్ష్మీబాయి వంటి మహనీయుల త్యాగమే మనకు ఈ స్వేచ్ఛను అందించిందని అన్నారు.

# కిష్త్ వార్ ఘటన కలచివేసింది-కేటీఆర్

హైదరాబాద్‌జమ్మూలోని కిష్త్వార్ జిల్లాలో సంభవించిన ఆకస్మిక వరద (క్లౌడ్బర్స్ట్) వల్ల 46 మంది మరణించడం, 100 మందికి పైగా గాయపడటం, ఇంకా కొందరు గల్లంతవడం నన్ను తీవ్రంగా కలచివేసిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. ఈ విషాదంలో కుటుంబాలను, వారి ఆప్తులను కోల్పోయిన వారికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొంటున్న సిబ్బందికి నా కృతజ్ఞతలు. గల్లంతైన వారందరి ఆచూకి లభిస్తుందనీ ఆశిస్తున్నాను. ఈ కష్ట సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెంట మా ప్రార్థనలు ఉంటాయని అన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

గౌతు లచ్చన్న భారతదేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది.ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది.

# గ్రామాల్లో యూరియా కష్టాలు

మెదక్,ఆగస్టు 15,పంటల సాగు ప్రారంభం నుంచే రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల సహకార కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు ప్రతి రోజు భారీగా సంఖ్యలో బారులు తీరుతున్నారు.నంగునూరు మండలంలో గత వానాకాలంలో 25,878 ఎకరాల్లో సాగు చేయగా, అప్పట్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యింది. కానీ, ఈసారి 25,750 ఎకరాలకు సాగు అంచనా వేసి, 1800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయితే, ఇప్పటివరకు కేవలం 1100 మెట్రిక్ టన్నులు మాత్రమే నంగునూరు మండల కేంద్రానికి సరఫరా అయ్యింది.యూరియా సరఫరాలో ఎంత జాప్యం జరుగుతోందో స్పష్టమవుతోంది. రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించకుండా, నిబంధనలతో ఇబ్బందులకు గురిచేయడంపై రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.నంగునూరు మండలంలో రైతులు యూరియా కోసం పడుతున్న పాట్లు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. గతంలో యూరియా పంపిణీ ఇంతటి గందరగోళానికి దారితీయలేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. నాటి కేసీఆర్ ప్రభుత్వం రైతుల అవసరాలను గుర్తించి, యూరియాను నేరుగా ఇంటికే సరఫరా చేసేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీలో ప్రభుత్వం ఓటీపీ విధానం మాకు తలనొప్పిగా మారింది. బస్తాలు మాకు నేరుగా ఇవ్వకుండా, ఓటీపీ విధానం ద్వారా ఇస్తున్నారు. ఒక్కరికి సుమారు 20 నిమిషాల సమయం పడుతుంది. చాలా సందర్భాల్లో సర్వర్ పనిచేయకపోవడం వల్ల గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. ఓటిపి విధానం తక్షణమే రద్దు చేయాలి. పిల్లి కలవ్వ, రైతు, కోనాయిపల్లి. గడిచిన 10 సంవత్సరాలలో పొలం పనులు వదిలి ఎరువుల కోసం పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఏ ఇబ్బంది లేకుండా సకాలంలో యూరియా దొరికేది, అందుకే పంటలు కూడా మంచిగ పండేవి. యూరియా మస్తుగ దొరికేది. ఇప్పుడు ఎరువుల కోసం ఎంత తిరిగినా దొరకతలేవు. నాటి ప్రభుత్వం మంచిగ చేసేది, ఇప్పుడైతే మమ్మల్ని మస్తు బాధ పెడుతున్నారు.యూరియా దళారులకు చేరొద్దని ఉద్దేశంతో ఓటీపీ విధానం ప్రభుత్వం అమలు చేసింది. ఈసారి అగ్రికల్చర్ కి మాత్రమే 1800 మెట్రిక్ టన్నుల యూరియా నివేదిక పంపించాం. మండలంలో ప్రస్తుతానికి వరి 18,500 ఎకరాల్లో సాగు చేశారు.రైతులు యూరియా వినియోగంపై స్పష్టమైన సమాచారం కోసం ఒక పాస్ బుక్కు రెండు యూరియా సంచులు మాత్రమే ఇవ్వాలని ఆదేశాలున్నాయి. యూరియా ఏ రోజు వస్తుందని ఒక రోజు ముందస్తుగానే రైతులకు సమాచారం అందిస్తున్నాము. యూరియా నిల్వ లేకుండా రైతులకు వెంటనే సరఫరా చేస్తున్నాము.

# విశేష ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి

## -నేడు భారత మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )విశేష ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి. ఆయన డిసెంబర్ 25,1924 న గ్వాలియర్ లోని ఒక మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన మొదటి నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభ కు ఎన్నికైనారు. మధ్యలో 3వ మరియు 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికైనారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీ కి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996 లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998 లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999 లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్ వంటి ముఖ్యమైన సంస్కరణలు ఆయన హయాంలో అమలు చేయబడ్డాయి. అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో కలిసి చారిత్రక దార్శనిక పత్రంపై పనిచేయడం ద్వారా, ఆయన అమెరికాతో సంబంధాలను మెరుగుపరిచారు. హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లాలని ఆర్ఎస్ఎస్ ఒత్తిడి చేస్తున్నప్పటికీ, వాజ్‌పేయి సంకీర్ణ పాలనపై దృష్టి సారించారు. తన పదవీకాలంలోనే భారత్ పోఖ్రాన్ అణు పరీక్షలను చేపట్టింది. 1999 కార్గిల్ యుద్ధంలో కూడా ఆయన తన దేశాన్ని విజయపథంలో నడిపించారు. ఢిల్లీ-లాహోర్ బస్సు సర్వీసును ప్రారంభించడం మరియు లాహోర్ డిక్లరేషన్‌పై సంతకం చేయడంతో పాటు, ఆయన పాకిస్తాన్‌తో శాంతి కార్యక్రమాలను కూడా ప్రారంభించారు.అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. ఆయన అనారోగ్య కారణాలవళ్ళ క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం డిసెంబర్ 24, 2014 లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25 ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. వాజ్‌పేయీకి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' మార్చి 27 2015 న ప్రదానం చేశారు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజ్‌పేయీకి భారత రత్న ప్రదానం చేయడానికి స్వయంగా రాష్ట్రపతే వాజ్‌పేయీ నివాసానికి తరలి వచ్చారు.ఈయన 93 సంవత్సరాల వయస్సులో ఆగస్టు 16, 2018 న తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందారు. వాజ్‌పేయి ఒక వివేకవంతమైన రాజకీయ నాయకుడిగా, నిస్వార్థ సామాజిక కార్యకర్తగా, శక్తివంతమైన వక్తగా, కవిగా మరియు సాహిత్యకారుడిగా ఎల్లప్పుడూ గుర్తుండిపోతారు.



# టీడీపీ పుట్టిన తర్వాత? ఫస్ట్ టైమ్

కడప, ఆగస్టు 15, పులివెందులలో వైసీపీకి డిపాజిట్ గల్లంతు.. అసలు వినడానికి ఏమాత్రం నమ్మశక్యంగా లేని ఈ పరిణామం నిజంగానే జరిగింది. పులివెందులలో పసుపు జెండా ఎగిరింది. పూల అంగళ్లలో తెలుగుదేశం సంబరం చేసింది. జగన్ ప్రెస్‌మీట్ సాక్షిగా తెలుగుదేశం విజయం నిన్ననే ఖరారు అయిపోయినా.. ఇవాళ అధికారిక ఫలితాల్లో టీడీపీ జగన్ పార్టీని చిత్తు చిత్తు చేసింది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ 6033 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. తెలుగుదేశం అభ్యర్థి బీటెక్ రవి భార్య, మారెడ్డి లతారెడ్డి 6716ఓట్లు పొందగా.. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి 683 ఓట్లు సాధించారు.1978 నుంచి పులివెందుల నియోజకవర్గం వైఎస్ ఫ్యామిలీ అడ్డా. 78లో వైఎస్ రాజశేఖరరెడ్డి.. రెడ్డి కాంగ్రెస్ తరపున గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకూ 12 సార్లు పులివెందులకు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే అన్నిసార్లూ వైఎస్ కుటుంబ సభ్యులే గెలిచారు. వైఎస్, ఆయన భార్య విజయమ్మ, ఆయన సోదరుడు వివేకానందరెడ్డి, ఆయన కుమారుడు , మాజీ సీఎం జగన్ మోహనరెడ్డి గెలిచారు. 2019లో అక్కడ జగన్ మెజార్టీ 90వేల మార్క్‌ను కూడా దాటింది. దీనిని బట్టే ఆ కుటుంబానికి పులివెందులలో ఉన్న పట్టు అర్థం చేసుకోవచ్చు. 1983లో తెలుగుదేశం పుట్టిన దగ్గర నుంచి అక్కడ జెడ్పీ ఎన్నికల్లో టీడీపీ గెలవలేదు. 30ఏళ్లుగా పులివెందుల మండలంలో అసలు ఎన్నికలే జరగలేదు. వైసీపీ ఏకగ్రీవంగా గెలుస్తోంది. అలాంటి చోట వైసీపీని తెలుగుదేశం మట్టికరిపించింది.అసలు ఇవి ఎన్నికలే కాదు.. జరిగింది రిగ్గింగ్? అని వైఎస్సార్సీపీ ముందే రిజల్ట్ తేల్చేసింది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉండటం కొత్త విషయమేం కాదు. మంత్రాంగంలో మందుంటారు. యంత్రాంగం వాళ్ల కంట్రోల్‌లో ఉంటుంది. ఇప్పుడూ అదే జరిగింది. ఏదైనా రిజల్ట్ అనేదే ఫైనల్ కాబట్టి ఈ ఎన్నికలో వైఎస్సార్సీపీని తెలుగుదేశం చావుదెబ్బ కొట్టినట్టే.. ఫస్ట్ టైమ్ జగన్ ఇలాకాలో ఆయన పార్టీని దెబ్బతీయడం నిజంగా టీడీపీకి పొలిటికల్‌గా పెద్ద మైలేజ్.పులివెందుల ఎన్నికలను టీడీపీ చాలా సీరియస్‌గా తీసుకుంది. మరో ఏడాదిలో జెడ్పీ పదవీకాలం పూర్తవుతుంది. మామూలుగా పదవి పూర్తైతేనే స్థానిక ఎన్నికలు చంద్రబాబు అంత తొందరగా నిర్వహించరు అనే పేరుంది. అలాంటిది తప్పుకుండా గెలిచి తీరతామన్న నమ్మకంతోనే? ఈ సారి వీళ్లు రంగంలోకి దిగారు. పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి భార్య లతారెడ్డినే అభ్యర్థిగా రంగంలోకి దించారు. జమ్మలమడుగు నుంచి ఆదినారాయణ రెడ్డి మొత్తం ఎన్నిక బాధ్యతను తనపై ఉంచుకుని పనిచేశారు. మంత్రి సవిత కూడా నియోజకవర్గంలోనే ఉండి గెలుపుకోసం ప్రయత్నాలు చేశారు.జగన్‌పై అగ్రెసివ్‌గా వెళ్లడం ద్వారా బీటెక్ రవి పులివెందులలో కొద్ది కొద్దిగా ఆదరణ పెంచుకుంటున్నారు. 2017 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటెక్ రవి.. వైఎస్ వివేకానందరెడ్డిపై గెలుపొందడం మొదటి మలుపు.. 2024లో రవి జగన్ మెజార్టీ తగ్గించడంలో సక్సెక్ అయ్యారు. 2024 ఎన్నికల్లో జగన్ మెహనరెడ్డి మెజార్టీ ఏకంగా 30వేలకు పైగా తగ్గింది. ఇప్పుడు తన భార్యను నించోబెట్టి ? తానే అభ్యర్థిగా మండలంలో తిరిగారు..వైనాట్ 175 పేరుతో కుప్పంను కూడా కొట్టేస్తామంటూ సాధారణ ఎన్నికలకు ముందు వైసీపీ చూపించిన అత్యుత్సాహం కూడా టీడీపీ శ్రేణులు ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవడానికి ఓ కారణం. అప్పట్లో కుప్పంలో నాలుగు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మునిసిపాలిటీలను కూడా గెలుచుకున్న ఊపులో వైసీపీ కుప్పం అసెంబ్లీ స్థానాన్ని కొడతామని చెప్పింది. దానికి పోటీగా చంద్రబాబు పులివెందుల వచ్చి వైనాట్ పులివెందుల అన్నారు. రెండు అసెంబ్లీల్లో రిజల్ట్ మారలేదు కానీ.. కుప్పం స్థానిక ఎన్నికల్లో జరిగిన పరాభవానికి టీడీపీ ప్రతీకారం తీర్చుకుంది. అది కూడా డిపాజిట్ రానంత రేంజ్‌లో వైసీపీని ఓడించింది. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తానే ఎమ్మెల్సీగా గెలిచిన బీటెక్ రవి.. ఇప్పుడు మరోసారి తన భార్యను గెలిపించుకున్నారు.

# ఏం చేయాలి...

## పాపం... రేణుకా.. కలిసి రాని కాలం

కర్నూలు, ఆగస్టు 15, ఆర్థికంగా బలమైన ఫ్యామిలీ. సామాజికవర్గం పరంగా కూడా జిల్లాలో పట్టున్న కుటుంబం. అయినా సరే ఒకే ఒక చిన్న తప్పు రాజకీయ జీవితాన్ని ఇబ్బందుల పాలు చేసింది. ఆమె బుట్టా రేణుక. 2014 ఎన్నికలకు ముందు బుట్టా రేణుక ఎవరో తెలియదు. ఆ ప్రాంతంలో కొందరికే పరిచయం. అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ 2014లో కర్నూలు ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. దీంతో ఆమె తొలిసారి పార్లమెంటు గడప తొక్కారు. అయితే ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో మనసు టీడీపీ వైపునకు మళ్లింది. దీంతో బుట్టా రేణుక వైసీపీ ఎంపీ పదవికి రాజీనామా చేయకుండానే టీడీపీ మద్దతుదారుగా కొనసాగారు. దీంతో పార్టీ ఆమెను 2019 ఎన్నికల్లో పక్కన పెట్టింది. కానీ తాను పార్టీ మారిన టీడీపీ 2019 ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదు. అదే సమయంలో రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడంతో బుట్టా రేణుక మరోసారి మనసు మార్చుకున్నారు. తిరిగి వైసీపీలో చేరారు. అయితే ఈసారి ఎమ్మిగనూరు అసెంబ్లీ టిక్కెట్ ను ఆశించారు. అనుకున్నట్లుగానే బుట్టారేణుకకు 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు టిక్కెట్ లభించింది. కానీ ఈసారి జనం ఆదరించలేదు. గత ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులందరూ ఓడిపోవడంతో ఆమె కూడా ఓటమి పాలయ్యారు. మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బుట్టా రేణుక రెడీ అవుతున్నారు. ఈసారి ఎన్నికల్లోనూ ఎమ్మిగనూరు నుంచి పోటీ చేయాలని భావించి అక్కడే ఎక్కువగా తిరుగుతూ ప్రజల్లో ఉంటూ మమేకమై వారి సమస్యలను అడ్రెస్ చేస్తున్నారు.. బుట్టా రేణుక కుర్మి సామాజికవర్గానికి చెందిన . ఆమె మొత్తం 300 కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయి జనం ఆదరణను పొందలేకపోయారు. కానీ కూటమి ప్రభుత్వంపై ప్రస్తుతం అసంతృప్తి ఎక్కువగా ఉందని భావించి బుట్టారేణుక తిరిగి నియోజకవర్గంలోనే కాదు పార్టీలోనూ యాక్టివ్ గా మారారు. ఈసారి కూడా ఎమ్మిగనూరు నియోజకవర్గం టిక్కెట్ తనకే ఇవ్వాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మరొకవైపు ప్రస్తుతం ఎమ్మిగనూరు టీడీపీలో అసంతృప్తులు ఎక్కువ కావడంతో పాటు ఎమ్మెల్యేకు, ప్రధాన నేతలకు మధ్య గ్యాప్ పెరగడంతో వారిని ఆకట్టుకునేందుక ప్రయత్నిస్తున్నారు. మొత్తం మీద నాలుగేళ్ల ముందే బుట్టా రేణుక ఎన్నికలకు సిద్ధమయి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారన్న టాక్ ఎమ్మిగనూరులో వినపడుతుంది.. ఎమ్మిగనూరులో తరచూ సమావేశాలు నిర్వహించడం పాటు కార్యకర్తలతో భేటీ అయి వారి వ్యక్తిగత సమస్యలను తీర్చడంలోనూ బుట్టా రేణుక ముందున్నారని చెబుతున్నారు. అక్కడే తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు అక్కడ సిబ్బందిని నియమించి కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆమె కృషి చేస్తున్నారని అంటున్నారు. ఇక సోషల్ మీడియాలో కూడా బుట్టా రేణుక ముందున్నారని అంటున్నారు. పార్టీ మారిన బుట్టా రేణుక పదేళ్ల పాటు చట్ట సభలకు దూరమయి తిరిగి పుంజుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# నిన్న ఎమ్మార్వో... ఇవాళ ఎస్ ఐ

## నీ అందం మత్తెక్కిస్తోంది... న్యూడ్ కాల్ మాట్లాడు బరి తెగిస్తున్న అధికారం

అనంతపురం, ఆగస్టు 15, ”నీ అందం నన్ను కవ్విస్తోంది. నీ వయసు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏం చేస్తే నువ్వు నా సొంత మవ్వుతావు.. రోజు నీతో వీడియో కాల్ మాట్లాడుతున్న కదా.. నువ్వు కూడా నాతో నగ్నంగా మాట్లాడొచ్చు కదా.. నేను చూస్తుండగా నువ్వు బట్టలు విప్పేయచ్చు కదా.. ప్లీజ్ నన్ను సుఖపెట” ఇదీ ఓ కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళతో ఓ ఎస్సై మాట్లాడిన మాటలు.అతడి పేరు రాజశేఖర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా ముదిగిబ్బ మండలంలోని పట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్నారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ తన భర్త నుంచి విడాకులు తీసుకుంది. ఈ కేసులో భరణం ఇప్పించాలని ఆమె తరపున గిరిజన మహిళ పోలీస్ స్టేషన్ కు వెళ్ళింది. ఆ గిరిజన మహిళ చూసేందుకు అందంగా ఉండడంతో.. దీనిని అదునుగా తీసుకున్న రాజశేఖర్ ఆమెను ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టాడు. తన కోరిక తీర్చాలని.. అప్పుడే న్యాయం చేస్తానని .. ఆలా చేయకపోతే తన నుంచి ఇబ్బందులు తప్పవని ఆమెను వేధింపులకు గురిచేసాడు. ఆమె నంబరు తీసుకుని రాత్రిపూట పదేపదే కాల్స్ చేసి ఇబ్బంది పెట్టేవాడు. అతడు నగ్నంగా మారి.. ఆమెను కూడా అలానే మారిపోవాలని ఒత్తిడికి గురి చేసేవాడు. తన భార్యను వదిలిపెట్టాలని ఆ గిరిజన మహిళ భర్త వేడుకున్నప్పటికీ ఎస్సై వినిపించుకునేవాడు కాదు. ఓసారి ఆమె అనంతపురం వెళ్ళింది. ఆమెను ఎస్ఐ వెంబడించాడు. తన వాహనంలో ఎక్కాలని ఒత్తిడికి గురిచేసాడు.రాజశేఖర్ వేధింపులు అంతకంతకు పెరిగిపోవడంతో ఆ మహిళ తనకు వీడియో కాల్ చేసినప్పుడు.. దానిని రికార్డ్ చేసింది. ఆ వీడియోలో ఎస్ఐ రాజశేఖర్ టవల్ తో ఉన్నాడు. ఆ మహిళతో అత్యంత అసభ్యకరంగా మాట్లాడాడు. అంతేకాదు తన ప్రైవేట్ పార్ట్స్ బయటికి తీసి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ వీడియో బయటికి రావడంతో ఎస్ఐ బాగోతం బయటకు వచ్చింది. ఈ విషయం ఉన్నతాధికారులు దృష్టికి వచ్చింది. దీంతో అతని వేకెన్సీ రిజర్వ్ కు బదిలీ చేస్తూ ఎస్పీ నిర్ణయం తీసుకున్నారు. అతని వ్యవహారంపై విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

# పాశర్లపూడిలో మళ్లీ గ్యాస్ ఉత్పత్తి .

కాకినాడ, ఆగస్టు 15,ఓఎన్జీసీ అంటే భారీ యంత్రాలు, భారీ వాహనాలు, ఎత్తైన రిగ్‌లు.. భూమి నుంచి ఆయిల్ , గ్యాస్ తవ్వి తీస్తాయట.. అనేంతవరకు తెలుసు. కానీ కోనసీమ ప్రాంతంలో జరిగిన ఓ ఘటనతో నేటికి అక్కడి ప్రజలను భయకంపితులను చేస్తుంది. అంతవరకు అసలు పాశర్లపూడి అనే ఊరు ఎక్కడ ఉందో తెలియని వారికి సైతం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కనీవినీ ఎరుగని భయాన్ని కోనసీమ ప్రాంత ప్రజలు ప్రత్యక్షంగా చవి చూశారు. ఓఎన్జీసీ పేరు చెబితేనే నేటికీ వణికిపోతారు. 80 దశకంలో పుట్టిన వారిని, పెద్దలను ఎవ్వరినైనా అడిగితే ఇట్టే కళ్లల్లో భయం కనిపిస్తుంది. నాడు పాశర్లపూడిలో జరిగిన దుర్ఘటన గురించి చెబుతారు. ఓఎన్జీసీ చాలా ఆపరేషన్లు నిర్వహించినప్పటికీ పాశర్లపూడి బ్లో అవుట్ మాత్రం ఓఎన్జీసీ చరిత్రలో అతిపెద్ద రెండో ప్రమాదంగా చెబుతారు.. అటువంటి సంచలనానికి కేంద్రంగా మారిన అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పాశర్లపూడిలో ఇప్పుడు మళ్లీ ఓఎన్జీసీ కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహిస్తుండగా గ్యాస్ నిక్షేపాల వెలికితీతలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది..కృష్ణా గోదావరి బేసిన్ పరిధిలో ఆన్‌షోర్ కార్యకలాపాలను ఓఎన్జీసీ మళ్లీ విస్తృతంగా నిర్వహిస్తోంది. గతంలో చేపట్టిన సిస్మిక్ సర్వేలో లభించిన సోర్స్ ఆధారంగా ఇందులో కొత్త ప్రాంతాల్లో చమురు, సహజవాయు నిక్షేపాల వెలికితీత కోసం రిగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పాశర్లపూడి ఓఎన్జీసీ క్షేత్రం శ్రీరామపేట సమీపంలో డ్రిల్లింగ్ నిర్వహిస్తున్న బావిలో ఆశాజనకంగా సహజ వాయువుతో కూడిన చమురు నిక్షేపాలు లభ్యమయ్యాయి. దీంతో ఉత్పత్తి పరీక్షలకు పాసర్లపూడి సెక్టార్‌లో ఓఎన్జిసి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.. గత నెల 9న డ్రిల్లింగ్ 2,860 మీటర్లకు చేరుకున్న చివరి సమయంలో ఒక్కసారిగా గ్యాస్ పైకి రావడంతో అప్రమత్తమైన సాంకేతిక సిబ్బంది గ్యాస్‌ను అదుపు చేశారు. గ్యాస్ లీకేజీ అవ్వడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురై నిరసనలు వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఆర్డీవో మాదవి, రెవెన్యూ అధికారులు సంబంధిత ఓఎన్జీసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు..1995 జనవరి 8న సాయంత్రం సుమారు 6:50 గంటల సమయం.. అంతా ప్రశాంతంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో ఆకాశాన్ని తాకేలా అగ్ని జ్వాలలు సుమారు 100 మీటర్లు మేరకు పైకి ఎగదన్నాయి. చుట్టుపక్కల కొబ్బరి చెట్లన్నీ మాడి మసైపోయాయి. అక్కడున్నవారు ఏమయ్యారో తెలియదు. అసలు ఏం జరుగుతుందో, ఏం జరిగిందో తెలియదు. 50 కిలో మీటర్ల దూరం వరకు ఆకాశం ఎర్రగా మారింది. కాసేపటికి అధికారులు ద్వారా అసలు విషయం వెల్లడైంది. ఓఎన్జీసీ గ్యాస్ నిక్షేపాల వెలికితీత ప్రయత్నంలో ఉండగా ఒక్కసారిగా బ్లోఅవుట్ అయ్యిందని. బోడసకుర్రు గ్రామ పరిధిలో ఉండే ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ాఔఉఅ)కు చెందిన ఈ పాశర్లపూడి గ్యాస్ వెల్ నంబర్ 19లో ఈ ప్రమాదం సంభవించిందని తెలిసింది.పాసర్లపూడి బ్లో అవుట్ అనేది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఒక ప్రధాన పారిశ్రామిక ప్రమాదంగా చెబుతుంటారు. నాటి తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం సమీపంలోని పాసర్లపూడి గ్రామంలో చోటుచేసుకోగా సుమారు 62-65 రోజుల పాటు అగ్నికీలలు ఎగసిపడ్డాయి.బ్లో అవుట్ సంభవించిన తర్వాత మిగిలిన పైపులు గ్యాస్ బయటికి పంపేశాయి. డ్రిల్లింగ్ టవర్లు అగ్నిజ్వాలలకు మైనంలా కరిగిపోయాయి. చుట్టుపక్కల సామగ్రి నాశనమైంది. బ్లో అవుట్ వల్ల రోజుకు 1 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటికి వెలువడింది. మంటలు 10 కి.మీ.దూరం నుంచి కనిపించాయి. భారీ శబ్దం రెండు కిలోమీటర్ల దూరం వరకు వినిపించింది. ఉష్ణోగ్రత 50ళీఅకు మించి పెరిగింది. సమీప గ్రామాల నుంచి సుమారు 6000 కుటుంబాలను ఖాళీ చేయించి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశారు. చివరకు 65 రోజుల అనంతరం విదేశీ నిపుణుల సహకారంతో మంటలను అదుపు చేసి గ్యాస్ ను కంట్రోల్ చేసి క్యాప్ ఏర్పాటు చేయగలిగారు. అలాంటి ప్రాంతంలో ఇప్పుడు మళ్లీ గ్యాస్ తీసే ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.


# బుడమేరుకు భారీ వరద ప్రవాహం



విజయవాడ, ఆగస్టు 15, ఏపీకి భారీ వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.. సామాజిక మాధ్యమాల్లో ఒక ప్రచారం ప్రారంభం అయ్యింది. విజయవాడలోని బుడమేరుకు భారీ వరద ప్రవాహం వచ్చిందంటూ ప్రచారం నడుస్తోంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత ఏడాది విజయవాడలో వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. బుడమేరుకు గండిపడి విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రాణ నష్టం తో పాటు ఆస్తి నష్టం జరిగింది. సీఎం చంద్రబాబు వారం రోజులపాటు వరద సహాయక చర్యల్లో ఉండిపోవాల్సి వచ్చింది. అందుకే ఇప్పుడు బుడమేరుకు మరోసారి వరద ప్రవాహం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అయితే అది పుకారు మాత్రమేనని.. బుడమేరుకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదని జిల్లా అధికారులు ప్రకటించారు.గత ఏడాది సెప్టెంబర్ లో విజయవాడలో వరద ముంచెత్తిన విషయం ఇంకా కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది. బుడమేరు వాగుకు గండ్లు పడి వరద పోటెత్తగా.. దానికి కృష్ణ వరద కూడా తోడు కావడంతో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. వారం రోజుల తర్వాత అక్కడ పరిస్థితి యథాస్థితికి వచ్చింది. అయితే నాడు ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. రోజుల తరబడి ఇళ్లకు పరిమితం అయ్యారు. ఆహారానికి కూడా అవస్థలు పడ్డారు. మంచినీరు కూడా దొరకకుండా పోయింది. రోజుల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే నాటి పరిస్థితిని గుర్తుచేసుకొని తాజాగా జరుగుతున్న ప్రచారంతో ఆందోళనకు గురయ్యారు విజయవాడ ప్రజలు.అయితే తాజాగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. అటు తెలంగాణలో సైతం భారీ వర్షాలు నమోదు అవుతున్నాయి.

# ఇప్పుడు నియోజకవర్గం...

కడప, ఆగస్టు 15, పులివెందులలో టీడీపీ జెండా ఎగిరింది. ..రాజశేఖర రెడ్డి హయాం నుంచి వైఎస్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న పులివెందులలో టీడీపీ గెలవడం మాత్రమే కాదు.. వైసీపీకి డిపాజిట్లు కూడా రాకపోవడం నిజంగా ఆశ్చర్య పరిచే విషయమే. అధికార పార్టీ ఈ ఎన్నికను ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. పులివెందులలో జెండా పాతడం కోసమే కాదు.. జగన్ పార్టీ మూలాలు పెకిలించాలనే బలమైన కసితో టీడీపీ శ్రేణులు పని చేశాయని వచ్చిన ఫలితాలను బట్టి భావించాల్సి ఉంటుంది.నిజంగానే పులివెందుల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ స్థాయిలో టీడీపీకి ఓటేసి ఉంటే గనుక రాష్ట్ర రాజకీయాల్లో ఇది కీలక మలుపు అని చెప్పొచ్చు. జగన్ సొంత జిల్లాలో టీడీపీ ఘన విజయం సాధించడంతో.. ఇక వైఎస్సార్సీపీ పని అయిపోయిందని, పార్టీని కాంగ్రెస్ విలీనం చేస్తారేమోనని తెలుగుదేశం శ్రేణులు ఎద్దేవా చేస్తున్నాయి. జగన్ కంచుకోటకు బీటలు.. అంటూ ప్రచారం మొదలైంది. మరి నిజంగానే ఈ విజయం టీడీపీకి, కూటమికి గొప్ప బూస్ట్‌ను ఇస్తుందా..? వైసీపీ పని ఇక అయిపోయినట్టేనా? అనేది చూద్దాం.అలాంటప్పుడు తన పార్టీ పనితీరును, తన మాట తీరును, ఎన్నికల వ్యూహాలను జగన్ ఓసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే జగన్ అక్రమాస్తుల కేసుల్లో బెయిల్ మీద ఉండగా.. కొత్త కేసులు కూడా ఆయన కోసం ఎదురు చూస్తున్నాయి. వివేకా హత్య కేసు కూడా వైసీపీని వెంటాడుతోంది. రానున్న రోజుల్లో జగన్‌ను అధికార పార్టీ మరింతగా ఉక్కిరిబిక్కిరి చేసే అవకాశాలు ఉన్నాయి.పులివెందుల జెడ్పీటీసీ విజయం పట్ల తెలుగుదేశం పార్టీ స్పందిస్తూ.. ‘30 ఏళ్ల తరువాత, పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసి, ప్రజాస్వామ్యాన్ని గెలిపించారు’ అని పేర్కొంది. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయాన్ని.. కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన బహుమతిగా ఆ పార్టీ చెబుతోంది.పులివెందుల, ఒంటిమిట్టల్లో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. పులివెందులలో బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి.. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై 6033 ఓట్ల భారీ తేడాతో విజయం సాధించారు. పులివెందులలో లతా రెడ్డికి 6716 ఓట్లు పడగా.. వైసీపీ అభ్యర్థి డిపాజిట్లు కోల్పోయారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలవడంతో తెలుగుదేశం శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నాయి. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ చెబుతుండగా.. రిగ్గింగ్ చేసి గెలిచారని వైఎస్సార్సీపీ ఆరోపిస్తోంది.పులివెందులతో పోలిస్తే ఒంటిమిట్టలో వైఎస్సార్సీపీ కాస్త గట్టిపోటీనే ఇచ్చిందని చెప్పొచ్చు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 6270 ఓట్లు రాగా.. వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసిన ఇరగం సుబ్బారెడ్డి 3165 ఓట్లు సాధించారు. దీంతో 3105 ఓట్లతేడాతోటీడీపీ అభ్యర్థి గెలుపొందారు. .సాధారణంగా ఇలాంటి ఎన్నికల్లో ప్రజలు అధికారంలో ఉన్న పార్టీ వైపే మొగ్గు చూపుతారు. టీడీపీ దాదాపు మరో నాలుగేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండనుంది. దీంతో ఆ పార్టీని గెలిపిస్తే.. తమ ప్రాంతానికి మేలు జరుగుతుందని జనం భావిస్తారు. అందుకే అధికారంలో ఉన్న పార్టీవైపే మొగ్గు చూపుతారు. 2017లో జరిగిన నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికలను పరిశీలిస్తే.. జనం అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతారని స్పష్టమవుతోంది.కానీ పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడిందని, జనాలను ఓట్లు వేయనీయకుండా మధ్యలోనే బెదిరించి వెళ్లగొట్టి.. అధికార పార్టీ వాళ్లే దొంగ ఓట్లు వేశారని వైసీపీ ఆరోపిస్తోంది. పులివెందులలో తమ వాళ్లెవరూ ఓటేయలేదని.. తమ పార్టీకి పడిన ఆ 683 ఓట్లనూ టీడీపీ వాళ్లే వేశారని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. 2021లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డులకు గానూ తమ పార్టీ 19 వార్డులు గెలుపొందగా.. టీడీపీ 6 వార్డులు గెలిచిందని నాని గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో తాము ఇలాగే చేసి ఉంటే.. అసలు టీడీపీ ఒక వార్డు కూడా గెలిచి ఉండేది కాదన్నారు.చంద్రబాబు బందిపోట్లను మించిపోయారు.. వైఎస్ జగన్ సంచలన కామెంట్స్‘2019 ఎన్నికలకు ఏడాదిన్నర ముందు 2017 నంద్యాల ఉపఎన్నికలోనూ టీడీపీ ఇలాగే మైక్రో మేనేజ్‌మెంట్ చేసి, 27 వేల ఓట్ల తేడాతో గెలిచింది. నన్ను, వైఎస్సార్సీపీని తిట్టించారు. తెలుగుదేశం పార్టీ బ్రహ్మాండంగా ఉందని చెప్పారు. కానీ ఏడాదిన్నర తర్వాత అదే నంద్యాలలో వైఎస్సార్సీపీ 35 వేల ఓట్ల తేడాతో గెలిచింది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ భూస్థాపితమైంది’ అని పులివెందుల ఎన్నికల ఫలితాల వెల్లడికి ఒక రోజు ముందు జగన్ మాట్లాడారు. తద్వారా పులివెందులలో ఓడినా.. తట్టుకొని నిలబడటమే కాదు.. తిరిగి టీడీపీని బలంగా దెబ్బకొడతామనే ధీమాను జగన్ వ్యక్తం చేశారు.



# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్దకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.



# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.


# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!



ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.







# బిపాసాకు మృణాల్ సారీ.. షాకింగ్ కారణం!

ఒకరి అందాన్ని పొగడటం వరకూ ఓకే కానీ, వ్యంగ్యంగానో వెకిలిగానో లేదా సరదాగానో ఒకరి అందాన్ని కామెంట్ చేస్తే మాత్రం దానికి కచ్చితంగా క్షమాపణలు చెప్పాల్సిందే. ఈరోజుల్లో ప్రతిదీ మారిపోయింది. ఒకరి అందం గురించి లేదా శరీరాకృతి గురించి మాట్లాడితే చట్టపరమైన చర్యలు కూడా తీసుకునేవాళ్లు ఉన్నారు. అయితే 'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఓ సందర్భంలో స్టార్ హీరోయిన్ బిపాసాపై ఘాటైన వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన త్రోబ్యాక్ వీడియో ఒకటి ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. ఈ వీడియోలో మృణాల్ తన సహనటుడితో సంభాషిస్తూ, ఎలాంటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నావు? కండలు ఉన్న అమ్మాయిని పెళ్లి చేసుకుంటావా? అని ప్రశ్నించింది. అతడు అవును అనగానే... అయితే బిపాసాను పెళ్లి చేసుకో అని సూచించింది. బిపాసా కంటే తాను చాలా అందంగా ఉన్నానని కూడా మృణాల్ అంది. నిజానికి ఇది ఒక అబ్యూజ్. బిపాసాను తప్పుగా ప్రొజెక్ట్ చేయడం.. అందుకే ఈ వీడియో చూడగానే బిపాసా అభిమానులు మృణాల్ పై విరుచుకుపడ్డారు. ఈరోజుల్లో బలమైన మహిళలు ఒకరికొకరు ఆదరణ కలిగి ఉండాలని, మహిళలు శారీరకంగా, మానసికంగా బలంగా ఉండటానికి కండలు పెంచుకుంటే తప్పులేదని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ మాటలకు మృణాల్ ఇప్పుడు క్షమాపణలు చెప్పింది. 19 వయసులో సరదాగా మాట్లాడాను. ఎవరినీ కించపరిచే ఉద్దేశం లేదు. కానీ ఒకరిని బాధ



కలిగించేలా ఒకరి శరీరాన్ని అవమానిస్తూ మాట్లాడకూడదని తెలుసుకున్నాను! అని మృణాల్ అంది. సరదాగా మాట్లాడినా అవి ఒకరికి ఎంత బాధను కలిగిస్తాయో తెలుసుకున్నానని, నేను అలా కాకుండా ఉత్తమంగా మాట్లాడాల్సిందని కూడా అంది. ప్రతి రూపంలోని అందానికి విలువ ఇవ్వడం తాను నేర్చుకున్నానని కూడా మృణాల్ చెప్పింది. గత వ్యాఖ్యలకు క్షమించండి.. ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించండి అని మృణాల్ పేర్కొంది. మృణాల్ ఎవరో తెలియని రోజుల్లో కామెంట్ అది.. పాత వీడియోని కొత్తగా తెరపైకి తెచ్చి దానిని వైరల్ చేయడం ఇప్పుడు ట్రెండింగ్ గా మారింది.

# దేవర-2.. ఇదే నిజమైతే ఫ్యాన్స్ హ్యాపీ?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా వార్-2 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన మూవీలో యాక్ట్ చేశారు. బాలీవుడ్ డెబ్యూతో ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తున్నారు. ప్రస్తుతం కన్నడ ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో కూడా వర్క్ చేస్తున్నారు. ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతుండగా.. వచ్చే ఏడాది థియేటర్స్ లో రిలీజ్ కానుంది. అదే సమయంలో తారక్ లైనప్ లో బోలెడు చిత్రాలు ఉన్నాయి. దీంతో మరి కొన్నాళ్లపాటు జూనియర్ ఎన్టీఆర్ కు అసలు ఖాళీ ఉండదని చెప్పాలి.

ఎన్టీఆర్ లైనప్ లో ఉన్న చిత్రాల్లో దేవర-2 ఒకటన్న విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో తారక్ నటించిన దేవర సినిమా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూవీకి సీక్వెల్ ఉంటుందని అప్పుడే మేకర్స్ అనౌన్స్ చేశారు. కొరటాల శివ కూడా స్క్రిప్ట్ వర్క్ ను ఇప్పటికే కంప్లీట్ చేశారని కూడా తెలుస్తోంది. దీంతో త్వరలోనే మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని ఈ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు దేవర-2ను తారక్ పక్కన పెట్టారని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. నీల్ మూవీ తర్వాత త్రివిక్రమ్, నెల్సన్ తో వర్క్ చేయాలని యోచిస్తున్నారని ఇప్పుడు నెట్టింట జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఆ విషయంలో వైరల్ గా మారగా, నెటిజన్లు స్పందిస్తున్నారు. అదే నిజమైతే.. పూర్తిగా ప్రాజెక్ట్ ను పక్కన పెట్టినా కొందరు ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ అని అంటున్నారు. నిజానికి దేవర మూవీ రిలీజ్ అయ్యాక సీక్వెల్ ఇక వద్దని అనేక మంది అభిమానులు అభిప్రాయపడ్డారు. రెండో భాగం అవసరం లేదని పలువురు కామెంట్లు పెట్టారు. ఆ తర్వాత సినిమా రద్దు అయిందని వార్తలు వచ్చాయి. అదే సమయంలో తారక్ మాత్రం దేవర-2 ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. కొన్ని నెలల క్రితం మ్యాడ్ స్క్వేర్ ఈవెంట్ కు వచ్చి కూడా అదే విషయాన్ని చెప్పారు. దీంతో సినిమా ఉంటుందని అంతా ఓ నిర్ణయానికి వచ్చారు. ఇప్పుడు హోల్డ్ లో పెట్టారని టాక్ వినిపిస్తుండగా.. హ్యాపీగా ఫీల్ అవుతున్నారేమో. మరి చివరికి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు



బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'ఆహా'సలో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.

# రోలెక్స్ దరిదాపుల్లో కూడా రాలేదు..!

రజనీ కూలీ సినిమా నిన్నంతా మిక్సెడ్ టాక్ తో మాట్లాడుకున్నారు. కానీ లోకేష్ కనకరాజ్ ఇంత పెద్ద భారీ స్టార్ కాస్ట్ పెట్టి ఎందుకు అంత పేలవమైన పనితనం చూపించాడు అన్నది చర్చిస్తున్నారు. అంతేకాదు ఖైదీ, విక్రం తీశాడని అతని మీద మనమే ఎక్కువ అంచనాలు పెట్టుకున్నావేమో అని కూడా మాట్లాడుతున్నారు. కూలీ విషయంలో



అన్ని వేళ్లు లోకేష్ వైపే చూపిస్తున్నాయి. ఐతే ఈ సినిమాలో దాహా రోల్ లో అమీర్ ఖాన్ ని తీసుకున్నాడు లోకేష్. అమీర్ ఖాన్ రెమ్యూనరేషన్ లేకుండానే .. సినిమా అనగానే అమీర్ ఖాన్ మిగతా విషయాలేవి పట్టించుకోకుండానే ఓకే అనేశారట. ఈ సినిమా కోసం అమీర్ ఖాన్ ఎలాంటి రెమ్యునరేషన్ కూడా తీసుకోలేదట. ఐతే ఫలితం బాగుంటుందనే ఉద్దేశ్యంతో అమీర్ ఇలా చేసి ఉండొచ్చు. ఎందుకంటే విక్రం సినిమాలో సూర్య చేసిన రోలెక్స్ రోల్ కి భారీ రెస్పాన్స్ వచ్చింది. సూర్య రోలెక్స్ తో పోలుస్తూ అమీర్ దాహాని ప్రమోట్ చేశారు. కానీ సినిమా చూశాక రోలెక్స్ కాదు దాని దరిదాపుల్లో కూడా ఈ రోల్ లేదనిపించింది. ఎందుకంటే దాహా అమీర్ ఖాన్ ని మిస్ యూజ్ చేశాడు లోకేష్. అతని లుక్ నుంచి అంతా వేస్ట్ అనిపించింది. అమీర్ ఖాన్ ని తీసుకునే వరకు బాగా కష్టపడిన లోకేష్ ఆయన్ను వాడుకోవడం లో మాత్రం విఫలమయ్యాడు. అమీర్ ఖాన్ కూడా కూలీ సినిమాపై మంచి ఆసక్తితో పనిచేశాడు. కానీ ఆడియన్స్ నుంచి మాత్రం అమీర్ ఖాన్ ని లోకేష్ సరిగా యూజ్ చేసుకోలేదని అనుకుంటున్నారు. స్టార్ తాలూకా ఇమేజ్ ని మాత్రం మ్యాచ్ చేయలేదు.. లోకేష్ తను రాసుకున్న సీన్స్ కి బడా స్టార్స్ ని పెట్టాలనుకోవడం వరకు ఓకే కానీ ఆ స్టార్ తాలూకా ఇమేజ్ ని మాత్రం మ్యాచ్ చేయలేకపోయాడు. ఒక సాధారణ పాత్రలకు స్టార్సే ఎందుకన్నది లోకేష్ ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# సైమన్ మిస్ 'ఫైర్'..?

కింగ్ నాగార్జున వర్సటాలిటీకి కేరాఫ్ అడ్రస్ గా మారారు. కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లోనే డివోషనల్ సబ్జెక్ట్ తో సినిమాలు చేసి ఆడియన్స్ ని అలరించాడు నాగార్జున. ఇక ఇప్పుడు మరోసారి సపోర్టింగ్ రోల్, విలన్ రోల్స్ చేస్తూ షాక్ ఇస్తున్నారు నాగ్. కుబేర సినిమాలో దీపక్ రోల్ లో నాగార్జున సర్ ప్రైజ్ చేశారు. శేఖర్ కమ్ముల ఎలా నాగార్జునని ఆ రోల్ కి ఒప్పించారన్నది ఇంట్రెస్టింగ్ పాయింట్ అయ్యింది. ఐతే ఆ రోల్ వేరే వాళ్లు చేస్తే జస్ట్ ఒక మంచి రోల్ అయ్యేది కానీ నాగార్జున లాంటి స్టార్ చేశాడు కాబట్టే కుబేరకు అది హెల్ప్ అయ్యింది. సైమన్ పాత్రలో నాగార్జున షాక్.. ఇక అదే తరహాలో కూలీ సినిమాలో సైమన్ పాత్రలో నాగార్జున షాక్ ఇచ్చాడు. లోకేష్ ఈ రోల్ లో నాగార్జునని ఒప్పించాలని దాదాపు ఏడెనిమిది సార్లు నాగార్జునకి కథ చెప్పారట. ఫైనల్ వెర్షన్ నాగార్జునని సాటిస్ఫై చేసింది. ఐతే సైమన్ రోల్ లో నాగార్జున స్టైల్ అదిరిపోయింది. కానీ సినిమా చూసిన అక్కినేని ఫ్యాన్స్ డిజప్పాయింట్ అవుతున్నారు. సినిమాలో నాగార్జునని ఎంత రేంజ్ కి లేపారో సెకండ్ హాఫ్ అసలు ఆ రేంజ్ కంక్లూజన్ ఇవ్వలేదు. రజనీ, నాగార్జున ఫేస్ ఆఫ్ సీన్స్ కూడా సరిగ్గా పండలేదు. నాగార్జున వరకు ఈ విలన్ రోల్ ఎంజాయ్ చేస్తూ చేశారు. కానీ ఫ్యాన్స్ మాత్రం కాస్త నిరాశ చెందారు. అదీగాక కూలీ సినిమాలో మిగతా క్యారెక్టర్స్ ని లోకేష్ సరిగా వాడుకోలేదు. ఆ ఇంపాక్ట్ కూడా కూలీ రిజల్ట్ మీద పడింది సోలో హీరోగా సినిమా చేస్తే ఫ్యాన్స్ సాటిస్ఫై.. నాగార్జున సైమన్ రోల్ ఫైరా.. మిస్ ఫైరా అన్నది పక్కన పెడితే ఈ సినిమాతో నాగార్జున ఇక మీదట ఇలాంటి రోల్స్ జోలికి వెళ్లకపోతే



బెటర్ అనే ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. సోలో హీరోగా సినిమా చేస్తే ఫ్యాన్స్ సాటిస్ఫై అవుతారు. ఒకవేళ మరీ అంతగా చేయాలని ఉంటే మల్టీస్టారర్ సినిమాలు చేయొచ్చు అంతేకానీ ఇలా సాక్రిఫైజ్ రోల్స్, విలన్ రోల్స్ వద్దే వద్దని అంటున్నారు అక్కినేని ఫ్యాన్స్. మరి నాగార్జున వారి రిక్వెస్ట్ లను ఏమేరకు పరిగణలోకి తీసుకుంటాడన్నది చూడాలి. నాగార్జున దీపక్, సైమన్ రోల్స్ వెరైటీగా అనిపించినా ఆయన స్టార్ డం కి అవి సూటవ్వలేదన్న మాట మాత్రం వాస్తవం. నా సామిరంగ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నాగార్జున సోలో సినిమా ఏది ఫైనల్ చేయలేదు. మరోపక్క సెప్టెంబర్ ఫస్ట్ వీక్ నుంచి బిగ్ బాస్ సీజన్ 9 వస్తుంది. మరి నెక్స్ట్ నాగ్ అటెంప్ట్ ఏంటన్నది చూడాలి.



# రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

## మెదటిపేజీ తరువాయి...

శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు.స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్
### కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి టి.జి భరత్

కర్నూలు(విజయసారథి):ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్.యం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ 9వ నంబర్ ప్లాట్ ఫాం వద్ద బస్సుకు పూజ చేసి టెంకాయకొట్టి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జీరో ఫేర్ టికెట్‌ను మహిళలకు అందజేశారు. బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు, అక్కడి నుండి తిరిగి మళ్లీ బస్టాండు వరకు బస్సులోనే ప్రయాణించారు.అంతకుముందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ముందునుండీ చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీనాడే ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ఉచితంగా సందర్శించవచ్చన్నారు. దీంతో పాటు ఉద్యోగాలు, ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా ఇతర ప్రాంతాలకు ఉచితంగా వెళ్లి అధ్యయనం చేయొచ్చన్నారు. వీటన్నింటినీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా డెవలప్ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ దేశంలోని పారిశ్రామికవేత్తలు ఏపీ అంటేనే భయపడిపోయే పరిస్థితి తెచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ సింగపూర్ పర్యటన ద్వారా మళ్లీ ఏపీకి సహకరించేలా కృషి చేశామన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఇష్టానుసారంగా మాట్లాడటం ఇకనైనా మానుకోవాలని టి.జి భరత్ హితవు పలికారు. లేదంటే భవిష్యత్తులో ఇంతకంటే దారుణంగా పడిపోయే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు వయస్సును ఉద్దేశించి మాట్లాడటం బాధాకరమన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్



చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇందుకోసం మొత్తం 270 బస్సులు కేటాయించినట్లు చెప్పారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..!

### రెపరెప లాడిన మువ్వన్నెల జెండా
### ఆకట్టుకున్న నృత్యాలు
### నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాదుగుండు ఈరన్న

ఎమ్మిగనూరు(విజయసారథి):కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు పట్టణంలోనీ వీవర్స్ కాలనీ లోని శ్రీరామ విద్యానికేతన్ నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ రాజేష్ శుక్లాజి ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాదుగుండు ఈరన్న, ఆంధ్రప్రదేస్ వైస్ చైర్మన్, శ్రీ రామ విద్యాని కేతన్ ప్రధానోపాధ్యా యులు చాయ విటోబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశము అవినీతిరహిత దేశముగా మార్చాలన్నదే డాక్టర్ రాజేష్ శుక్లాజి ఉద్దేశం అన్నారు. భారత దేశము ప్రపంచ దేశాలలో అభివృద్ధి చెందిన దేశంగా అభివర్ణించారు. స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, బాల గంగాధర్ తిలక్ అల్లూరి సీతా రామరాజు, లాలా లజపతిరాయ్,భగత్ సింగ్ , ఉయ్యాలవాడ నరసింహులు, ఆచార్య ఎన్జీరంగా, గొట్టిపాటి బ్రహ్మయ్య అరవింద్ ఘోష్, చిత్తరంజన్ దాస్, కనే గంటి హనుమంత వంటి సమరయోధుల త్యాగఫలమే 79వ స్వాతంత్ర దినోత్సవం మనం నిర్వహిస్తున్నామన్నారు. స్వాతంత్రం కొరకు అసువులు బాసిన ఎందరో మహానుభావులకు పాదాభివందనములు తెలియ జేస్తున్నాము. విద్యార్థులు ఇష్టపడే చదవాలన్నారు ఈ శ్రీరామ విద్యానికేతన్ నుంచి ఈ ఇయర్ డిఎస్సి లో పూర్వ విద్యార్థులు 5 మంది డిఎస్సి క్వాలిఫై కావడం శుభసూచకముగా వారు అభివర్ణించారు. విద్యార్థినీల నృత్యాలు అలరించాయి. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు .ఈ కార్యక్రమంలో శ్రీరామ విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ హేమలత , నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ ప్రకాష్ రావు, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయంలోస్వతంత్ర దినోత్సవవేడుకలు



కాకినాడ(విజయసారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల పరిషత్ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో బి. హరికృష్ణ ఆధ్వర్యంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి జాతీయ జెండా ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూఎంతోమంది త్యాగ ధనుల కృషి ఫలితంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన మనదేశ ప్రజలందరూ ఘనంగా జరుపుకుంటున్నామని కావున విద్యార్థులందరూ కష్టపడి చదివి దేశాన్ని మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, స్థానిక పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మంత్రాలయం(విజయసారథి): మంత్రాలయంలో స్వాతంత్ర్య వేడుకలు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో రమాదేవి వారి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ పాఠశాలల్లో హెడ్మాస్టర్లు, పాఠశాల కమిటీ ఛైర్మన్లు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు. మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శివాంజల్, ఎంపీడీవో నూర్జహాన్, ఎంపీపీ గిరిజమ్మ వారి కార్యాలయంలో జెండా వందనం చేశారు.

# అన్ని రంగాల్లో కర్నూలను అగ్రగామిగా నిలుపుతా

### పరిశ్రమలు పెట్టేందుకు అనేక సంస్థలు రాక
### పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగరవేసిన భరత్

కర్నూలు,ఆగస్ట్15: కర్నూలు జిల్లాను అగ్రగామిగా అన్ని రంగాల్లో నిలిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. జిల్లాలో గతంలో ఆగిపోయిన ఆర్డీఎస్ వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల అనుమతులు జారీ చేసింది అన్నారు. త్వరలోనే ప్రాజెక్ట పనులను కూడా చేపడతామని పేర్కొన్నారు. ఓర్వకల్ పారిశ్రామికవాడలో రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఇక్కడ పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం కర్నూల్ నగరంలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి టీజీ భరత్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీ- ల్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు. తొలుత మంత్రి టీజీ భరత్ పరేడ్ మైదానంలో ఏర్పాటు-చేసిన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ రాష్ట్ర మహిళలకు ఉచిత బస సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ఎ÷-లాన్ ను రూపొందించిందన్నారు. పెన్షన్ పొందుతూ భర్త మరణించిన 3 వేల 502 మంది వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో రూ.285 కోట్లు- పెట్టు-బడితో సిగాచీ ఇండస్ట్రీస్, రూ.1,286 కోట్లు- పెట్టు-బడితో ప్యూర్ ఎనర్జీ, రూ.1,622 కోట్ల పెట్టు-బడితో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కంపెనీల ఏర్పాటు-కు వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. అలాగే రూ.7,000 కోట్లు- పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్, రూ.7,000 కోట్ల పెట్టు-బడితో అగస్త్య సోలార్, రూ.1,000 కోట్లు- పెట్టు-బడితో ఈ-మొబిలిటీ- బ్యాటరీ కంపెనీ, రూ.1,057.92 కోట్లు- పెట్టుబడితో సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటేడ్ కంపెనీ, రూ.1,500 కోట్లు- పెట్టు-బడితో సిగాచి ఇండస్ట్రీ కంపెనీలు త్వరలో ఏర్పాటు- కానున్నాయన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా చేసేందుకు రూ.428 కోట్లతో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. 60 కి.మీ పొడవుతో దూపాడు బేతంచర్ల రైల్వే లైన్ ఏర్పాటు-కు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేసేందుకు వంద రోజుల్లో విస్తరణ పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేశామన్నారు. 12 పంపులతో 3850 క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి వీలు కలిగిందన్నారు. జిల్లాలోని 1411 ప్రభుత్వ పాఠశాలలకు కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ. 3.10 కోట్లు-, 137 స్కూల్ కాంప్లెక్స్ లకు రూ.39.32 లక్షల గ్రాంట్ మంజూరు అయ్యిందన్నారు. కొత్తగా 12 కెజిబివి పాఠశాలలను ఏర్పాటు- చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో జిల్లాలో 2,73,452 మంది రైతులకు రూ.183 కోట్లు- జమ చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ నిధులతో రూ.9.41 కోట్లతో 4225 ఫారంపాండ్లు, రూ.11.69 కోట్లతో 963 గోకులంలు, 400 పశువుల తొట్లు- నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. చిన్న,సన్న కారు రైతులకు ఆదాయం పెంపొందించేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 5 వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టమన్నారు. గృహ నిర్మాణం కింద ఎస్సీ, బీసీ ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7.90 కోట్లు- మంజూరు చేసిందన్నారు. బీసీ సంక్షేమంలో భాగంగా రూ.86 లక్షలతో 26 బిసి వసతి గృహాలలో 100 శాతం మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం మండల కేంద్రాల్లో కొత్తగా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను ఏర్పాటు- చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు.

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

## మెదటిపేజీ తరువాయి...

ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇస్తాం. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన ఎంబీసీలకు, అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి ఆర్థికంగా పైకి తెస్తాం. ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అన్నారు చంద్రబాబు..గత ప్రభుత్వంలో వేధింపులకు గురైన ఎస్సీ వర్గానికి అండగా నిలిచాం.. వారి హక్కులు కాపాడుతూ... వారి నిధులు వారికే ఖర్చు చేస్తున్నాం. ఎస్సీల సంక్షేమం కోసం గత బడ్జెట్లో రూ.20,281 కోట్లు- కేటాయించాం అన్నారు చంద్రబాబు.. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా... ఏ వర్గాన్ని నొప్పించకుండా ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం.

# జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలు




కర్నూలు(విజయసారథి):భారత 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్ (యస్.సి కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్), డి.సి. ఎం. ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, డైరెక్టర్లు నంద్యాల నాగేంద్ర (ఆర్యవైశ్య), ధరూర్ జేమ్స్ (మాదిగ), పహీద్, అబ్దుల్ రజాక్ మొదలగు వారితో పాటు జిల్లా తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం జరిగినది.కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణ యందు పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు కీ,,శే,, నందమూరి తారకరామరావు విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి కార్యాలయం నందు నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచడం జరిగింది.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాలు తెల్లవారి పాలనలో ఉన్న భారత దేశానికి 1947 ఆగస్ట్ 15న స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడం జరిగిందని, భరతమాత తెల్లవారి దాస్య శృంకలాల నుంచి విముక్తి పొందిందని, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు అసువులు బాసారని, జాతిపిత మహాత్మ గాంధీ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసే పరమావధిగా ఉద్యమాన్ని చేపట్టి దేశం మొత్తం పాద యాత్రలు చేసి భారతీయులలో చైతన్యాన్నితీసుకురాగలిగారని, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ వంటి ఉద్య మాలతో ప్రజలలో దేశ స్వాతంత్ర్యం పట్ల గౌరవాన్ని పెంచి వారిని స్వాతంత్ర్య పోరాట యోధులుగా మరల్చారని, గాంధీ గారే కాక మరెందరో మహానుభావుల ఉద్యమాల ఫలితమే నేటి ప్రజాస్వామ్య భారతదేశమని తెలియజేశారు. ప్రతి ఒక పౌరుడు కూడా దేశ సౌభ్రాతృత్వం సార్వభౌమత్యం కోసం ఐక్యమత్యంగా ఉండి దేశాన్ని పరిరక్షించుకోవా ల్సిన అవసరం ఎంతో ఉందని ఉద్భోదించారు.ఈ కార్యక్రమములో జె. తిరుపాల్ బాబు, పుల్లయ్య, సోమిశెట్టి నవీన్, మహేష్ గౌడ్, పేరపోగు రాజు, బాల వెంకటేశ్వర రెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, నరసింహులు, ఎల్.వి.ప్రసాద్, మందా అఖిల్, సంధి మధు, బేత క్రిష్ణ, కుంపటి క్రిష్ణ, సంజీవ లక్ష్మి, రమణమ్మ, మాలిని, భట్, ప్రవీణ్, ఆదిత్య రెడ్డి, కొంకటి లక్ష్మీనారాయణ, రాజశేకర్ మొదలగు వారు పాల్గొన్నారు.జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలు.కర్నూలు(విజయసారథి):భారత 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకో వడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్ (యస్.సి కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్), డి.సి. ఎం. ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, డైరెక్టర్లు నంద్యాల నాగేంద్ర (ఆర్యవైశ్య), ధరూర్ జేమ్స్ (మాదిగ), పహీద్, అబ్దుల్ రజాక్ మొదలగు వారితో పాటు జిల్లా తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం జరిగినది.కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణ యందు పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు కీ,,శే,, నందమూరి తారకరామరావు విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి కార్యాలయం నందు నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచడం జరిగింది.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాలు తెల్లవారి పాలనలో ఉన్న భారత దేశానికి 1947 ఆగస్ట్ 15న స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడం జరిగిందని, భరతమాత తెల్లవారి దాస్య శృంకలాల నుంచి విముక్తి పొందిందని, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు అసువులు బాసారని, జాతిపిత మహాత్మ గాంధీ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసే పరమావధిగా ఉద్యమాన్ని చేపట్టి దేశం మొత్తం పాద యాత్రలు చేసి భారతీయులలో చైతన్యాన్నితీసుకురాగలిగారని, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ వంటి ఉద్య మాలతో ప్రజలలో దేశ స్వాతంత్ర్యం పట్ల గౌరవాన్ని పెంచి వారిని స్వాతంత్ర్య పోరాట యోధులుగా మరల్చారని, గాంధీ గారే కాక మరెందరో మహానుభావుల ఉద్యమాల ఫలితమే నేటి ప్రజాస్వామ్య భారతదేశమని తెలియజేశారు. ప్రతి ఒక పౌరుడు కూడా దేశ సౌభ్రాతృత్వం సార్వభౌమత్యం కోసం ఐక్యమత్యంగా ఉండి దేశాన్ని పరిరక్షించుకోవా ల్సిన అవసరం ఎంతో ఉందని ఉద్భోదించారు.ఈ కార్యక్రమములో జె. తిరుపాల్ బాబు, పుల్లయ్య, సోమిశెట్టి నవీన్, మహేష్ గౌడ్, పేరపోగు రాజు, బాల వెంకటేశ్వర రెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, నరసింహులు, ఎల్.వి.ప్రసాద్, మందా అఖిల్, సంధి మధు, బేత క్రిష్ణ, కుంపటి క్రిష్ణ, సంజీవ లక్ష్మి, రమణమ్మ, మాలిని, భట్, ప్రవీణ్, ఆదిత్య రెడ్డి, కొంకటి లక్ష్మీనారాయణ, రాజశేకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనిర్వహణ



తిరుపతి(విజయసారథి):తిరుపతి ఘనంగా నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌ. రాష్ట్ర దేవదయా శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.శుక్రవారం ఉదయం స్థానిక తారకరామ స్టేడియం నందు నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఉదయం 9.00 గంటలకు మైదానానికి చేరుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వేంకటేశ్వర్, జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజులతో కలిసి త్రివర్ణ పథాకావిష్కరణ చేసి జండా వందనం చేశారు.అనంతరం ప్రత్యేక అలంకరణ శకటంలో మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి, శాంతి కపోతాలను ఎగురవేశారు. జిల్లా ప్రగతి వివరాలను జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాల కార్యక్రమాల సంక్షిప్త సమాచారాన్ని ప్రజల ముందు ఉంచారు.అనంతరం పరిశ్రమలు, ఏపీఐఐసీ,వ్యవసాయం, ఉద్యానవనం ఏపీఎంఐపి ,డీఆర్డీఏ, మెప్మా, పురపాలక సంస్థ, పర్యాటకం,అగ్నిమాపక శాఖ, ఎన్ఆర్ఈడిసి ఏపి, విద్యాశాఖ (డీఈఓ),డ్వామా శాఖలచే నిర్వహించిన వివిధ శకటాలు కనువిందు చేశాయి. అందులో తిరుపతి నగరపాలక సంస్థ ఏర్పాటుచేసిన శకటానికి మొదటి బహుమతి, డిఆర్డిఏ మెప్మా సంయుక్తంగా ప్రదర్శించిన శకటానికి రెండవ బహుమతి,అగ్రికల్చర్ వారు ప్రదర్శించిన శకటానికి మూడవ బహుమతి లభించింది.జిల్లా పంచాయతీ, ఏపీఎస్పీడీసీఎల్ శాఖ లచే స్వర్ణ నారావారిపల్లెకి సంబందించి ప్రదర్శించిన శకటానికి గాను స్పెషల్ జ్యూరీ అవార్డును అందించారు. అనంతరం పోలీసు జాగిలాలు అతిథులకు పుష్పగుచ్చం అందించి వందనం చేశాయి.విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.అందులో మొదటి బహుమతి జెండా విశిష్టత జై జవాన్ జై కిసాన్ గురించి నృత్య ప్రదర్శన చేసినందులకు గాను అక్షర్ దామ్ స్కూల్ చంద్రగిరి వారికి, రెండవ బహుమతి ఎస్ జి ఎస్ స్కూల్ తిరుపతి వారికి,మూడో బహుమతి ఎస్ఓఎస్ స్కూల్ ఏర్పేడు వారికి అందించడం జరిగినది. అనంతరం వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.డాగ్ షోకు ప్రత్యేక బహుమతి దక్కింది.పశుసంవర్ధక శాఖ స్టాల్ కు మొదటి బహుమతి,డ్వామా శాఖ స్టాల్ కు రెండవ బహుమతి, ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన స్టాల్ కు మూడవ బహుమతి దక్కింది. ఈ సందర్భంగా డీఆర్డీఏ-సెర్ప్ మరియు డీఆర్డీఏ - మెప్మా శాఖల ద్వారా పలు పథకాల కింద లబ్ధిదారులకు మెగా చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అందజేశారు.డీఆర్డీఏ-సెర్ప్ ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 410 సంఘాలకు చెందిన 38,090 మందికి రూ.700.64 కోట్ల రుణాలు మంజూరు, స్త్రీనిధి పథకం కింద 2,990 సంఘాలకు చెందిన 14,934 మందికి రూ.103.10 కోట్ల రుణాలు మంజూరు, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారుల ప్రోత్సాహ పథకం కింద 2,006 మందికి రూ.31.00 కోట్లు, ఉన్నతి పథకం కింద 282 మందికి రూ.2.24 కోట్లు, గుడ్డ బండ్లు పంపిణీ పథకం కింద 10 మందికి రూ.5.00 కోట్లు మంజూరు. మొత్తం 3,400 సంఘాలకు చెందిన 55,322 మందికి రూ.841.98 కోట్లు మంజూరు,డీఆర్డీఏ-మెప్మా ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 1,146 సంఘాలకు చెందిన 11,460 మందికి రూ.181.34 కోట్ల రుణాలు చేయబడింది.మొత్తంగా, ఈ రెండు విభాగాల ద్వారా కలిపి 4,546 సంఘాలకు చెందిన 66,782 మందికి రూ.1,023.32 కోట్ల మెగా చెక్కులను అందజేశారు. అనంతరం పోలీస్, డ్వామా, నైపుణ్య అభివృద్ధి,పట్టు పరిశ్రమ, చేనేత ,అటవీ,పశుసంవర్ధక, ఏడి, పట్టుపరిశ్రమ, ఐసిడిఎస్,మత్స్య శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వేంకటేశ్వర్, జిల్లా ఎస్ .పి హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారాపురెడ్డి మౌర్యలతో కలిసి సందర్శించారు.చివరగా జాతీయ గీతాలాపనతో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకార్యక్రమాలు ముగిసాయి.

# వీరుల త్యాగఫలమే- మన దేశానికి స్వాతంత్ర్యం

## మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు

కర్నూలు(విజయసారథి):ఎందరో వీరుల త్యాగఫలమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మాజీ ఎమ్మెల్సీ మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు దేశ నాయకులు చేసిన కృషిని కొనియాడారు. కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితోనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని 1942 జూన్ నెలలో మహారాష్ట్రలోని ముంబై నగరం వాగ్దా ప్రాంతంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో క్విట్ ఇండియా తీర్మానాన్ని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించగా సర్దార్ వల్లభాయి పటేల్ ఆ తీర్మానాన్ని బలపరిచారని అదే సంవత్సరం ఆగస్టు తొమ్మిదవ తేదిన జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటి క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించడమైనదని అంతవరకూ అహింసావాద సిద్ధాంతాన్ని అమలు పరచిన కాంగ్రెస్ పార్టీ "డూ ఆర్ డై " తీర్మానంతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేసి మహాత్మా గాంధీ గారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించిందని క్విట్ ఇండియా ఉద్యమం వల్ల బ్రిటీష్ వారికి చెమటలు పట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వకుండా ఉండలేమని తెలిసిపోయిందని బ్రిటిష్ వారు మహాత్మా గాంధీ గారిని ఎన్నో అవమానాలకు గురి చేశారని, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారిని కొన్ని సంవత్సరాల పాటు కారాగారంలో బంధించారని సరిగ్గా ఐదు సంవత్సరాలకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని భారతీయులు కలలుగన్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15వ తేదీన సిద్ధించిందని దేశానికి స్వాతంత్ర్యం రావడానికి మూల కారణం క్విట్టిండియా ఉద్యమమే అని సుధాకర్ బాబు గారు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష మాట్లాడుతూ




దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో వీరులు అమరులైనారని స్వాతంత్రం రావడానికి నాటి కాంగ్రెస్ నాయకుల క్విట్ ఇండియా ఉద్యమమే నాంది అని తెలియజేశారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల మహాత్మా గాంధీ గారి విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు సుధాకర్ బాబు గారు జాతీయ పతాకమును ఎగురవేసి జాతీయ గీతముతో వందన సమర్పణ గావించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈలాజరస్, డాక్టర్ సెల్ మాజీ అధ్యక్షులు డాక్టర్ అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్య రాజు, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, సౌల్ రాజు, అబ్దుల్ హై, షేక్ మాలిక్ భాష, యన్ సుంకన్న, కిషోర్, మాసూమ్ పీర్ ఖాద్రి వసి భాష, ఐఎన్టియుసి నాయకులు రాజేంద్ర ప్రసాద్ ,ఆనందం, జేమ్స్, బిటి స్వామి, రంగస్వామి, మొదలగువారు పాల్గొన్నారు.

# అరుణోదయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆమదాలవలస(విజయసారథి):ఆముదలవలస పట్టణంలో 79 వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ రిటైర్డ్ ఆఫీసర్స్ అయినటువంటి గౌరవ ప్రతిధులను ఆహ్వానించారు ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ అరుణ్ కుమార్ గారు జాతీయ జెండాను ఎగురవేశారు జాతీయ గీతాలాపనలు దేశభక్తిని చాటిచెప్పేటట్లు నాటి స్వతంత్ర సమరయోధుల యొక్క త్యాగనిరతి అకుంఠిత దీక్ష దేశభక్తి తత్పరత గా ప్రతీకయే ఈరోజు స్వాతంత్ర దినోత్సవ సంతోష ఫలాలు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని అయితే నేటి భారతదేశ పౌరులు ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధి దేశ క్షేమము దేశ ప్రతిష్టత కొరకు అహర్నిశలు పాటుపడవలసిన కృషి చేయవలసిన అవసరత ఇంకా ఎంతో ఉందని పిలుపునిచ్చారు అనంతరము గౌరవ సీనియర్ సిటిజన్స్ పెద్దలను సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో కె ఏ రాజు ,సాంబమూర్తి సమస్త ప్రతినిధులు,, రిటైర్డ్ చీఫ్ హెల్త్ ఆఫీసర్ కే బాల లక్ష్మి గారు ఫుడ్ కార్పొరేషన్ ఆఫీసర్ గంట బోర్డు గారు రాకోటి సింహాచలం గారు రోహిణి గారు మొదలకు వారు పాల్గొన్నారు×

# మంత్రాలయం శ్రీ మఠానికి రూ.లక్ష విరాళం



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠానికి శుక్రవారం రూ.లక్ష విరాళంగా వచ్చిందని మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. శ్రీ మఠంలో నిర్వహించే దైనిక సంపూర్ణ సేవ కొరకు బెంగళూరుకు చెందిన మంజునాథ్ అనే భక్తుడు విరాళంగా ఇచ్చారని తెలిపారు. విరాళం ఇచ్చిన దాతకు శ్రీ మఠం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



మంత్రాలయం(విజయసారథి): మంత్రాలయం పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివాంజల్ శుక్రవారం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధిత మహిళకు అందజేశారు. రాయచూర్‌కు చెందిన సుజాత అనే మహిళ మొబైల్ పోగొట్టుకుంది. ఈ సందర్భంగా ఎస్సై బాధితుల వివరాలు సేకరించి టెక్నాలజీ ద్వారా వారు పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి వారికి అప్పగించారు. మొబైల్ తిరిగి అప్పగించినందుకు ఎస్ఐ శివాంజల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రాలయం సీఐకి ప్రశంసా పత్రం



.మంత్రాలయం(విజయసారథి): మంత్రాలయం సీఐ రామాంజులుకు ఉత్తమ ప్రతిభ పురస్కారం లభించింది. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని కర్నూలు పరేడ్ గ్రౌండ్స్‌లో కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మంత్రాలయం సర్కిల్ పరిధిలోని దొంగతనాలు, హత్య కేసులు చేధించడంలో, రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలను దిగ్విజయంగా చేపట్టడంలో ప్రతిభ చూపినందుకు ప్రశంసాపత్రం అందజేశారు.

# ప్రజాస్వామ్య విలువలు కాపాడుకునేందుకు యువత ముందుకు రావాలి

మంత్రాలయం(విజయసారథి):రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమైక్య విధానం, న్యాయ విధానాలు ప్రస్తుత సమాజంలో దెబ్బతింటున్నాయని, వీటిని కాపాడుకునేందుకు యువత ముందుకు రావాలని వడ్డే నారాయణ కోరారు. మంత్రాలయం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. భీమయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ పరమేశ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com